నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం | డిసెంబర్ 21, 2023 | www.navatelangana.com


## పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

**నవతెలంగాణ-వరంగల్**

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీ తో పాటు ఎన్నికల నిర్వహణకు పక డ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు నుండి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, ఆర్డీవో వాసు చంద్ర, ఎలక్షన్ సూపరింటెండెంట్ విశ్వనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల ఓటర్ల జాబితా తప్పులు లేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. దీని కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మార్పులు, చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా అమ్ముతున్న మహిళ అరెస్ట్

**నవతెలంగాణ-మట్టెవాడ**



నాటు సారా అమ్ముతున్న మహిళను కిల వరంగల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం మండలం పరిధిలోని ఎక్సైజ్ పోలీసులు విస్తతంగా తనిఖీలు నిర్వహిస్తుండగా గుంటూరు పల్లి లో నాటు సారా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పత్తి చేట్టెమ్మ అనే మహిళ వద్ద 12 లీటర్ల నాటు సారా తో పాటు 3.16 లీటర్ల లిక్కర్, 1.3 లీటర్ల బీరు ఉన్నట్లుగా తనిఖీల్లో గుర్తించారు. పట్టుకున్న నాటు సారా, లిక్కర్, బీరును స్వాధీన పరుచుకునీ సిజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు మహిళను రిమాండ్ తరలించినట్లు వివరాలు వెల్లడించారు. ఈ దాడుల్లో ఎస్సై రేష్మ సుల్తానా ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

- బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



**నవతెలంగాణ-వరంగల్**

అభివద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం తప్పనిసరి అని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం ఆయన హన్మకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లాలతో కలసి జీడబ్ల్యుఎంసీ ఆధ్వర్యంలో పలుపథకాలకింద చేపట్టిన అభివృద్ధి పనులు బిల్లుల చెల్లింపుల కోసం హన్మకొండ ప్రాంతంలోని వివి ధ డివిజన్‌లలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా 65వ డివిజన్ ప్రాంతంలోని కరీంనగర్ హైవే నుండి చింతగట్టు పీజేఆర్ గార్డెన్ వరకు నిర్మించి పూర్తయిన బీటీ రోడ్డు పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణం కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ పురోగతిని పరిశీలించి త్వరితంగా పూర్తి చేయాలన్నారు. 6వ డివిజన్ మర్కాజి స్కూల్ ప్రాంతంలో నిర్మించిన సీసీరోడ్, డ్రైన్ పనుల బిల్లుల చెల్లింపు కోసం చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలిం చారు.

ఈ కార్య క్రమంలో డీఈ సారంగపాణి, ఏఈలు విజయలక్ష్మి, రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**నవతెలంగాణ-పర్వతగిరి**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్నట్లు డీసీవో, పర్వతగిరి టీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ సమ్మయ్య తెలిపారు. ఈనెల 18 నుండి ఫిబ్రవరి 6 వరకు ఆన్‌లైన్‌లో రూ.100 రుసుము చెల్లించి తమ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆంగ్ల మాధ్యమం లో నిర్వహిస్తున్న ప్రవేశాలకుగాను, ఈ దరఖాస్తులు చేసుకోవడానికి 2023-24విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ధృవీకరణ పత్రం (బోనఫైడ్)ను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పలువురికి అరూరి పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**



మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుం బాలను వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం పరామర్శించారు. కల్లెడ గ్రామానికి చెందిన ముంజాల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, మండలం కేంద్రానికి చెందిన సర్పంచ్ చింతపట్ల మాలతి భర్త సోమేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, పార్టీ మండల అధ్యక్షుడు రంగుకుమార్, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, సర్పంచ్‌లు వెంకన్న నాయక్, ఎంపిటిసి భాస్కర్, పర్వతగిరి ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, మండల కో-ఆప్షన్ సభ్యులు షబ్బీర్‌అలీ,నాయకులుగోనె సంపత్, బాబు, చీమల బిక్షపతి, శ్యామ్, మధు తదితరులు ఉన్నారు.

## అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

**నవతెలంగాణ-మట్టెవాడ**



వివాహిత మహిళ వరంగల్ నగరంలోని ఓ లాడ్జిలో అనుమానాస్పద స్థితిలో మరణించిన సంఘటన బుధవారం కలకలం రేపింది. ఇంతేజార్‌గంజ్ ఎస్సై నాగరాజు అందించిన వివరాల ప్రకారం రామన్నపేటకు చెందిన మల్లిపెల్లి శారద (47) వరంగల్ చౌరస్తాలోని లాస్య లాడ్జిలో మంగళవారం సాయంత్రం బస చేయడానికి దిగింది. బుధవారం తెల్లవారేసరికి అనుమానాస్పద స్థితిలో మరణించి ఉండడంతో లాడ్జి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ప్రాథమిక విచారణ చేపట్టారు.

మృతురాలి కుమారుడు ప్రభు కుమార్ ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పంచనామ నిర్వహించిన అనంతరం మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం కు తరలించారు.


**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT WARANGAL**
**O.S. NO. 867 OF 2019**

Between:
Canara Bank, Warangal Branch-II Rep. by its Branch Manager, (Erstwhile Syndicate Bank, Warangal Branch,) ...Plaintiff
AND
1. Sanka Naresh S/o Krishna Murthy, Aged: 36 Years, Occu: Business, R/o. H.No.11-18-399, Kasibugga, Warangal City & dist.
2. Gumudavelli Santosh Kiran S/o Mohan Rao Aged: 41 Years, Occu: Business, R/o. H.No.10-4-38, Girmajipet, Warangal City and district. ...Defendants

Please take notice that the above suit is filed against you, for recovery of money and the above suit stands posted to **04-01-2024** for your appearance. You are hereby directed to appear before the above said Hon'ble Court either in person or through an advocate duly instructed on **04-01-2024 at 10-30 AM** failing which the matter will be decided exparte.

**// BY ORDER OF THE COURT//**
**B. SESHADRI,** B.Com., B.L.,
Advocate, H.No.15-1-31,
Srinivasa Colony, Warangal
Cell : 9866767035



**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీమతి పూనియా పప్పుదేవి, W/o.మదన్‌లాల్, R/o : H.No. 15-11-144, రామన్నపేట్, వరంగల్ సిటీ & జిల్లా గారు ఇంటి నెం.15-11-144(కొత్తది) దానికి సంబంధించిన పాత ఇంటి నెంబర్ 15-11-123 & 15/975 (గ్రౌండ్+ఫస్ట్+సెకండ్‌ఫ్లోర్) విస్తీర్ణం 85.91 చ॥ గజములు (or) 71.82 చ॥ మీటర్లు గల ఆస్తి రామన్నపేట వరంగల్‌లో ఉంది. ఇట్టి ఆస్తిని నా క్లయింట్ శ్రీమతి కండోలియా సునీతా దేవి గారి దగ్గరి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం 1947/2008 ద్వారా పొందియున్నారు. ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా పై డాక్యుమెంట్‌కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ నెం.1608/1998 మరియు 2712/1983 (Original) బట్టలబజార్ నుండి రామన్నపేటకి షాప్ సామాన్లు షిఫ్టింగ్ చేస్తున్న సమయంలో పోయినదని తెలిపినారు. కావున ఎవరికైనా పైన తెలిపిన డాక్యుమెంట్స్ దొరికినచో నా అడ్రస్‌లో కాని నాక్లయింట్ అడ్రస్‌లో గాని అప్పగించగలరని తెలియ జేస్తున్నాము. ఒకవేళ ఎవరైనా ఇట్టి దస్తావేజుల పై ఎటువంటి లావాదేవీలు జరిపిన చెల్లనేరవు. మరియు వారిపై చట్టారీత్యా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడును.

**T. SAYANNA, Advocate**
H.No. 2-11-297, Vidyaranyapuri
Hanamkonda, Cell : 9440536898


# 'ఉన్నతి' అమలులో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం

- పర్వతగిరి జెడ్పీహైస్కూల్ టీచర్లపై కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆగ్రహం
- విధులకు గైర్హాజరైన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసు జారీ







**నవతెలంగాణ-పర్వతగిరి**

ఉన్నతి ప్రోగ్రాంపై ఉపాధ్యాయులు ఎలాంటి బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య సంబంధిత ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్వతగిరి జెడ్పీహైస్కూల్, మోడల్ పాఠశాలల్లో కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆయా స్కూళ్లలో టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించి, తరగతి గదులను , పాఠ్యాంశాలలు బోధిస్తున్న తీరును పరిశీలించి టీచర్లను, స్టూడెంట్లను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు తక్కువ ఉండడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. జడ్పీహైస్కూల్లో 6నుంచి 9వ తరగతి చదివే విద్యార్థుల ఉన్నతి కార్యక్రమానికి సంబంధించి సైన్స్, హిందీ, మ్యాథ్స్ సబ్జెక్టుల మార్కుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయకపోవడం పై కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత అశ్రద్ధ ఉంటే ఎలా ? బేస్‌లైన్‌టెస్ట్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ నిర్వహణపై సరైన వివరణ ఇవ్వకుండా రికార్డులను సమర్పించనందున, తరగతుల వారీగా పూర్తి చేసి రిపోర్టు తీసుకొని గురువారం ఆఫీస్‌కు రావాలని ఆదేశించించారు. కాగా మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి ఎటువంటి అనుమతి లేకుండా స్కూల్ కు గైర్హాజరైనందున, ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాంకు సంబంధించి బేస్‌లైన్ రికార్డులను పొందుపరచనందుకు ఆమెకు షోకాజు నోటీస్ ఇవ్వాలని డీఈవో వాసంతిని ఆదేశించింది. ఎఫ్ఎల్ ఎన్ అమలులో కాంప్లెక్స్ హెచ్‌ఎంల పాత్ర చాలా ముఖ్యమ ని, దాని అమలు కొరకు చేపట్టిన పద్ధతుల గురించి స్కూళ్ల లో క్షుణ్ణంగా పర్యవేక్షించాలని చెప్పారు. ఎప్పటికప్పుడు వాటి వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆప్ లో న మోదు చేయాలన్నారు. ఉన్నతి ప్రోగ్రాం అమలులో హెడ్మా స్టర్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. టీచర్ల డైరీ, ప్రాక్టీస్ కోసం పూర్తిసమయం ఇవ్వడం, లైబ్రరీ వినియోగం జరగాలన్నారు. ఎస్ఎస్‌సీ విద్యార్థులకు రోజు వారీ ప్రత్యేక తరగతులు, ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలన్నారు.

మండల నోడల్‌ఆఫీసర్లు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, డీఆర్పీలు తప్పనిసరిగా పాఠశాల సందర్శన చేసి వాటి వివరాలు ఆప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఉన్నతి కార్యక్రమ లక్ష్యాలు చాలా మంచి లక్ష్యంతో ఏర్పాటు చే యబడ్డాయని 6 నుంచి 9 తర గతులకు సంబం ధించి టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, తహసీల్దార్ వెంక టస్వామి, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంఈవో రంగయ్య, ఏపీవో సుశీల్ కుమార్, ఎంపీవో శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్లో శానిటేషన్ నిర్వహణపై ఆగ్రహం

వరంగల్ జిల్లా పర్వతగిరి మోడల్ స్కూల్ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌ఆవరణలో ఉన్న చెత్త, చెదారాన్ని చూసి ఇంచార్జీ ప్రిన్సిపాల్ గణేశ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్లో ఇంత చెత్త ఉంటే తొలగించకుండా ఏమి చేస్తున్నారని, జీపీ ట్రాక్టర్ రావడం లేదా అని ప్రశ్నించింది. శానిటేషన్ నిర్వహణ చేసే సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకుని వారిని తొలగించాలని డీఈవో వాసంతిని ఆదేశించింది. స్కూల్లో చెత్త, చెదారం లేకుండా చూడాలని, శానిటేషన్ పనులను నిర్వహించాలని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ ఆదేశించించారు.

### విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ...

ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాభివద్ధికి కృషి చేయాలని , ప్రతీ తరగతిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. పర్వతగిరి మోడల్ స్కూల్, జెడ్పీఎస్ఎస్ పాఠశాలలను డీఈవో వాసంతితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 9వ, 10వ తరగతుల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన లక్ష్య, ఉన్నతి కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ ఈ వి ద్యా సంవత్సరం పదవ తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, ప్రధానంగా వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇంచార్జీ ప్రిన్సిపాల్ వీవీ.గణేష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు

- అన్ని రంగాల్లో తెలంగాణను అభివద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

**నవతెలంగాణ-హన్మకొండ**



అధికార కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలని తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే నని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ భాస్కర్ అన్నారు. బుధవారం బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఇప్పుడు కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని చెప్పి,అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేస్తుందని అన్నారు. మా శాసనసభ్యుడు హరీష్‌రావు అడిగిన ప్రశ్నకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని అన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సెంట్రల్ జైలును ఎందుకు కూల్చారని అన్నారని, కానీ గత ప్రభుత్వాలు జైలు శిధిలావస్థలో ఉన్నాయని గుర్తించి, దాన్ని కూల్చడం జరిగిందన్నారు. ప్రాథమిక హక్కులైనటువంటి విద్య వైద్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పాఠశాలను, వైద్యశాలలను మెరుగుపరిచేందుకు అందరికీ వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని సంకల్పంతో రూ.1100 కోట్లతో 24 అంతస్తులలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజలకే కాకుండా హైదరాబాద్‌కు పోకుండా అన్ని వైద్య సేవలు అందించేందుకు నిర్మాణం చేస్తుంటే దాన్ని హేళన చేస్తున్నారని అన్నారు. జైలు ఉరవతల ఉన్నా కూడా మంచిదేనని నేరస్తులు ఎక్కడున్నా గానీ ఉంటారని అది కూడా తెలవకుండా ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఎంజీఎం పరిస్థితి ఏంటి గత తొమ్మిదేళ్లలో ఎంజీఎం పరిస్థితి ఏంటిదో చూద్దామని అన్నారు. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను, కొత్తగా నిర్మించినటువంటి సెక్రటేరియట్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. సెక్రటేరియట్‌ను బ్రహ్మాండంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులో పాలకులు, పరిపాలన యంత్రాంగం ఉండాలనే దృష్టితో కట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నటువంటి పాఠశాలలను చూద్దామని ఇప్పుడున్నటువంటి పాఠశాలలను చూడండి అని అన్నారు.ఈరోజు వైద్య రంగాన్నివిద్యారంగాన్ని బలోపేతం చేయాలనే దూరదృష్టితో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఎంతో మెరుగుపరచాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పాఠశాలను పట్టించుకునేటువంటి పాపాన పోలేదన్నారు.గత తొమ్మిదేళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. కేసీఆర్ కిట్టు ద్వారా ఆడబిడ్డ పుడితే రూ. 13000, మగ శిశువుకు రూ. 12,000 ఇచ్చారని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇచ్చారన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం నాలుగు మెడికల్ కళాశాలలు ఉంటే, ఇప్పుడు 33 జిల్లాలలో 33 మెడికల్ కళాశాలలో తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.

రాష్ట్రంలో గుణాత్మకమైనటువంటి మార్పులు తీసుకొచ్చామని అన్నారు. ఎన్నిక సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేక, గత ప్రభుత్వం తప్పులు చేసిందని అసెంబ్లీ సాక్షిగా అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరమని అన్నారు.మహిళలకు ప్రయాణం ఉచితంగా ఇస్తుండడాన్ని స్వాగతిస్తూనే మరొకవైపు పొట్ట కోడి కోసం పనిచేస్తున్న ఆటో డ్రైవర్లను కూడా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్,సోదా కిరణ్,నాయకులు పులి రజినీకాంత్, సిద్ధోజ్ రమేష్,దానం మరియు తదితరులు పాల్గొన్నారు.

## దొంతిని కలిసిన ఎన్‌జీవోల ప్రతినిధులు



**నవతెలంగాణ-నర్సంపేట**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలుకున్నారు.బుధవారం ఎమ్మెల్యే దొంతిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపారు. సమాజానికి స్వచ్ఛంద సంస్థల సేవలు ఎంతో అవసరమని, ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం తనవంతు సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు గిరిగాని సుదర్శన్, ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రాజశేఖర్, కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, బాధ్యులు మైసా వసంత, నాగెల్లి సారంగం, వెంకటచారి, రాము, సేవక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీలో 'టాస్క్' శిక్షణ శిబిరం

**నవతెలంగాణ-నర్సంపేట**



బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్ సైన్స్ కళాశాలలో 'టాస్క్' ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. బుధవారం మండలంలోని లక్నెపెల్లి గ్రామంలోని బిప్స్ కళాశాలలో 'ప్రబ్లమ్ సాలరింగ్ అండ్ ఇంటర్‌పర్సనల్ రిలేషన్‌షిప్ స్కిల్స్' అనే అంశంపై శిబిరానికి బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి అధ్యక్షత వహించారు. రిసోర్స్ పర్సన్ మార్స్‌లూయిస్ హర్న్ మాట్లాడుతూ జీవితంలో ఎదురైన ప్రతి సమస్యకు నిలకడగా పరిష్కారం కనుగొనవచ్చన్నారు. ఇందుకోసం విద్యార్థులు తమ నైపుణ్యతనుపెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపాల్ డాక్టర్ ఏ.శ్యామ్‌సుందర్, టాస్క్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టీ.మనీష్, విభాగాధిపతులు పీ.రవీ, జే.రవి, నాగరాజు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏనుమాముల మార్కెట్‌కు నాలుగు రోజుల సెలవు

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు శనివారం నుండి మంగళవారం వరకు నాలుగు రోజులపాటు సెలవు ఉన్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి.రాహుల్ మంగళవారం తెలిపారు. ఈనెల 23న (శనివారం) వారాంతపు యార్డ్ బంద్, 24న (ఆదివారం) వారాంతపు సెలవు, 25న (సోమవారం) క్రిస్టమస్ పండుగ సందర్భంగా, 26న (మంగళవారం) బాక్సింగ్ డే సందర్భంగా ప్రభుత్వ సెలవులు ఉన్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ నెల 23న జిన్నింగ్ మిల్లుల్లో సిసిఐ కొనుగోళ్లు యధావిధిగా జరుగుతాయని తెలిపారు. ఈనెల 27న (బుధవారం) నుండి మార్కెట్ యార్డులలో క్రయవిక్రయాలు యధావిధిగా పున ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

ఈ విషయాన్ని రైతులు వ్యాపారులు గుమ స్తాలు దాడువాయిలు హమాలీ కార్మికులు గమనించాలనికోరారు.

## 23న సన్మాన సభను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-పర్వతగిరి**

ఈనెల 23న ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు విజయోత్సవ సన్మాన సభ ను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ బుధవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డు తూ అందరి సమిష్టితోనే ఈ విజయం సాధించామన్నారు. అ నంతరం గ్రామపార్టీ అధ్యక్షులఆధ్వర్యంలో శ్రీనివాస్‌నాయక్, పార్టీ జిల్లాఉపాధ్య క్షులు అనిల్‌రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నా యకులు కూసం రాంచందర్, పోకల శంకర్, గొడుగు బిక్షపతి, కత్తుల ఐలయ్య, టీసోమారం ఎంపీటీసీ సరోజన తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు ప్రపంచశాంతికి బాటలు

- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**నవతెలంగాణ-హన్మకొండ**



క్రీస్తు బోధనలు ప్రపంచశాంతికి బాటలు వేస్తున్నాయని హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయభాస్కర్ అన్నారు.బుదవారం హ నుమకొండ బాలసముద్రం లోని బియారెస్ పార్టీ ఆఫీసులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ముందుగా క్రిస్మస్ కేకును కట్ ఎన్నో ఏళ్ళుగా ఆనవాయితీగా వస్తున్న క్రైస్తవ మత పెద్దలకు దాస్యం దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ మనలను మనము ఎంతగా ప్రేమించుకుంటామో సమాజాన్ని అంతగా ప్రేమించాలి అనే మాన వత్వం క్రీస్తు సొంతమన్నారు. తనను హింసించిన వారిని సైతం క్షమించే గుణం మహెూన్నతమైనదని ఆనాటి ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతియుత పంథాలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రగతి పథాన అభివద్ధి చేశారని అన్నారు.ప్రపంచ శాంతి దూత ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ త్వానికి వసుదైక కుటుంబ స్థాపనకు దారులు వేస్తాయి. క్రీస్తు బోధనలను తూచా తప్పకుండా పాటిస్తే కోపము ద్వేషము ఉండవని, ప్రతి మనిషి క్షమాగుణం తో జీవిస్తే ఈ నేలమీద యుద్ధాలే జరగవని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా మనిషి ఉన్నతమైన సంఘజీవిగా ఎదుగుతాడని జీసస్ క్రీస్తు కాంక్షించిన ప్రపంచం మహెూన్నత మైనది, ఉదాత్తమైనది. క్రీస్తు అందించిన బాటలో పయనిస్తే, లక్ష్యాన్ని సాధించగలిగితే మనిషి దేవుడు అవుతాడని తాను నమ్మిన వ్యక్తుల చేతిలోనే హింసలు పడుతూ హత్యకు గురయ్యే సందర్భంలో వారిని క్షమించే మహెూన్నత క్షమాగుణం క్రీస్తు సొంతం అని తెలిపారు.శాస్త్ర సాంకేతిక రంగాలలో మనిషి ప్రగతి సాధిస్తున్న నేపథ్యం లో మరింతగా కరుణ దయతో కూడిన మానవీయుడి గా మనిషిని ఉన్నతంగా ఎదగాలి.శాంతి సౌభ్రాతత్వాన్ని పంచే క్రీస్తు బోధనలు యధాతథంగా ఎంత గొప్పగా ప్రచారంలోకి వస్తే ఈ ప్రపంచానికి అంత గొప్ప మేలు జరుగుతుందని అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశం గర్వించదగ్గ స్థాయిలో నిలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, సోదా కిరణ్, నాయకులు పులి రజినీకాంత్, సిద్ధోజ్ రమేష్, దానం, ఇస్సాక్ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE I-ADDL DISTRICT JUDGE AT WARANGAL**
**E.P.NO. 273 OF 2023**
**IN**
**ARB NO. 435 OF 2021**

Between:
Shriram City Union Finanance Limited.. ...DHR
And
Shaik Kasinbee & others ...JDR
JDR-3) Ramaswamy Gorre, S/o : Sailu, Occ: SGT UPS School, Itukalapally, Narsampet(M), Warangal District. Emp Code: 2138156, # : 12-96, Near Wishdom High School, Narsampet, Cell no: 9948927587

Whereas dhr company above E.P. for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you. These to give you notices that you are to appear before this court in person of by a pleader on this **11th day of January 2024 at 10.30 A.M.** To show cause why execution should not be granted.

**// BY ORDER OF THE COURT //**
**NALLELLA SURENDER**
**NALLELLA SUHAS**
Date:19-12-2023 Advocate for Dhr.

## న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యం



**నవతెలంగాణ-శాయంపేట**

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా జీవించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయికష్ణ అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో ఐదు నెలల గర్భిణీలకు ప్రభుత్వం పంపిణీ చేసిన 48 న్యూట్రిషన్ కిట్లను బుధవారం డాక్టర్ సాయికృష్ణ పంపిణీ చేశారు. న్యూట్రిషన్ కిట్లలో నెయ్యి, హార్లిక్స్ ప్యాకెట్లు, ఖర్జూర, పల్లిపట్టి ప్యాకెట్లు, ఒక మగ్గు, మూడు ఐరన్ టానిక్ సిరప్ లు ఉంటాయని, వాటిని వైద్యుల సలహాల ప్రకారం వినియోగిస్తే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఏడు నెలలలో పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో మరొకసారి న్యూట్రిషన్ కిట్ అందజేయబడుతుందని తెలిపారు. మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అద్భుతమైన పథకాలను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎం. సుగుణ, పిహెచ్ఎస్ఆర్.నిర్మల, హెచ్ఈవో వెంకటేశ్వర వర్మ, హెల్త్ అసిస్టెంట్ శివాజీ, ఎండి.తహర్ హుస్సేన్, ఆశావర్కర్ సరిత పాల్గొన్నారు.

## దమ్మన్నపేటలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు



**నవతెలంగాణ-వర్ధన్నపేట**

దమ్మన్నపేట గ్రామంలో వైస్ ఎంపిపి చొప్పరి. సోమలక్ష్మి సోమన్న ఆధ్వర్యంలో చాల్సిడోని ప్రార్థన మందిరం నిర్వహించిన మినీ క్రిస్మస్ పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా వైస్ ఎంపిపి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రెవ పీ.ప్రభుదాస్ శారా, మల్లేశం, తుమ్మల శోభన్, కొండేటి శ్రీనివాస్, వర్ధన్నపేట, పెర్కవేడు, ఒగ్లాపూర్ సంఘాల ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఎస్సై చేయూత



**నవతెలంగాణ-శాయంపేట**

శాయంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాయిశృతి మహారాష్ట్రలోని పూణేలో జరగనున్న జాతీయస్థాయి రగ్బీ క్రీడకు, కే.లహరి ఈనెల 25 నుండి 29 వరకు బీహార్లో జరగనున్న జాతీయస్థాయి ఫుట్‌బాల్ క్రీడలకు ఎంపికైంది. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు ఎస్ఐ దేవేందర్ ప్రయాణ ఖర్చుల కింద ఒక్కొక్క క్రీడాకారులకి రూ.2వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు.

## ఈ-కేవైసీ చేయించుకోవాలి

**నవతెలంగాణ-శాయంపేట**

ఆహార భద్రతకార్డు కలిగిన కుటుంబ సభ్యులందరూ విధిగా 2024 జనవరి 31 లోపు ఈ- కేవైసీ చేయించుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి పి.వసంతలక్ష్మి బుధవారం తెలిపారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆహార భద్రత కార్డులోని కుటుంబ సభ్యులందరూ విధిగా రేషన్ షాప్ లోకి వెళ్లి వేలిముద్రలు వేసి ఈ- కేవైసీ చేయించుకోవాలని ఆమె తెలిపారు.

## రాష్ట్ర స్థాయి సెమినార్‌కు వనం శ్రీవాణి



**నవతెలంగాణ-శాయంపేట**

ప్రపంచ గణితవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 22న నిర్వహించనున్న జాతీయగణిత దినోత్సవాన్ని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ హైదరాబాదు వారు నిర్వహించే రాష్ట్రస్థాయి గణిత సెమినార్ కు మండలంలోని ఆరేపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వనం శ్రీవాణి ఎంపికైంది.

## 23న ఉత్తర ద్వారం దర్శనం

**నవతెలంగాణ-శాయంపేట**

మండల కేంద్రంలోని శివ మార్కండేయ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో ఈనెల 23న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారం దర్శనం ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటలకు గోదా రంగనాయకుల స్వామి పూజ, తిరుప్పావై పారాయణం, అష్టోత్తర పుష్పాల పూజ, మంగళహారతి, ఉత్తర ద్వారం దర్శనం, ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చైర్మన్ సూర్య ప్రకాష్ తెలిపారు.

## అగ్రంపహాడ్‌ను సందర్శించిన సీఐ



**నవతెలంగాణ-ఆత్మకూర్**

రాష్ట్రంలోనే రెండవ మేడారం జాతరగా ప్రసిద్ధిగాంచిన అగ్రం పహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణాన్ని బుధవారం స్థానిక సీఐ రవిరాజు, తాసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, జాతర ఈవో శేషగిరి గ్రామ పెద్దలు జాతర పూజారులు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 2024 ఫిబ్రవరిలో జరగబోయే జాతరకు మౌలిక వసతులు ,తదితర అవసరాలను పరిశీలించడం జరిగిందన్నారు.

## మంత్రి సురేఖను కలిసిన అభిమాని



**నవతెలంగాణ-ఆత్మకూరు**

అటవీ దేవాదాయ శాఖ మంత్రిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖను ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కొండా వీరాభిమాని పద్మశాలి సంఘం మండల నాయకులు వెల్దే లక్ష్మణ్ బుధవారం మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం మిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## 33 మందికి శస్త్ర చికిత్సలు



**నవతెలంగాణ-ఆత్మకూరు**

ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం పురుషులకు ఎంఎస్‌వి కుటుంబ నియంత్రణ శిబిరం ఏర్పాటు చేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ స్పందన తెలిపారు. ఈ శిబిరానికి 33 మంది పురుషులు హాజరుకాగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ మాధవరెడ్డి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటిసంపులో పడి చిన్నారి మృతి



**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

సంపులో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన మం డలంలోని గోపాల్‌పూర్ సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్సై గోదారి రాజకు మార్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గోపాల్‌పూర్‌కు చెందిన పర్లపెల్లి దీక్షిత, మంజునాధులకు కుమార్తె ఝాన్సీ (1) బుధవారం సాయంత్రం ఆటలాడుతున్న క్రమంలో తల్లి దీక్షిత పిట్స్ వచ్చి పడిపో యింది. అదే సమయంలో ఆటలాడుతున్న చిన్నారి ఝాన్సీ సంపులో పడి పోయి మృతి చెందిన ఝాన్సీ కనబడింది. ఒకానొక కూతురూ మతి చెందడంతో రోదనలు మిన్నంటాయి.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

**పరకాల :** పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని రాజపేట కాలనీలో అనారోగ్యంతో ఏకు ఉప్పలయ్య (80) మంగళవారం రాత్రి మతి చెందడంతో బుధ వారం స్థానిక మున్సిపల్ చైర్ప ర్సన్ సోదా అనితా రామకృష్ణ ఉప్పలయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ఏకరాజు, నాయకులు బొబ్బిలి , రంజిత్, భాస్కర్, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాపూర్‌లో చేపల భూమి కబ్జాపై నీలినీడలు

- మంత్రి శంకుస్థాపన చేసిన శిలాఫలకంసైతం కూల్చివేత
- భూ ఆక్రమణకు పాల్పడుతున్న కబ్జాదారులు
- వివాదాస్పదంగా మారిన చేపలబావి







**నవతెలంగాణ-హసన్‌పర్తి**

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి ఎల్లాపూర్‌లో చేపల భూమిపై నీలినీడలు కమ్ముకున్నాయి. సాక్షాత్తు గ్రామ సర్పంచ్ గోలి వెంకట్రాంరెడ్డి సమక్షంలో 1973వ సంవత్సరంలోనే మంత్రి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఎల్లాపూర్ శివారు 246/1 సరేం నెంబర్ గల భూమిలో చేపల పెంపక (ఫిషరీస్ ఫాం) కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ భూమి ప్రజాప్రయోజనాల కోసం ఇదే గ్రామానికి చెందిన పట్టేదారు ఇనాంగా ఇచ్చినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ క్రమంలో కొంత మంది కబ్జాదారులు ఒక ముఠాగా ఏర్పడి కబ్జా చేసేందుకు కుట్రలు చేస్తున్నట్లు గ్రామస్తుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పట్లో ఈ భూవివాదంపై గ్రామస్తులు కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్, స్థానిక తహశీల్దారులకు గ్రామస్తులు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటిచర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే ఇదే గ్రామానికి చెందిన మండిబజార్ కుమారుడు రాజయ్య ఈభూమి తమదేనంటూ బుధవారం జేసీబీ సహాయంతో భూమిని చదును చేయడమే కాకుండా చేపల బావిని, శిథిలావస్థకు చేరిన చేపల ఉత్పత్తి కేంద్ర భవన నిర్మాణాలను కూల్చివేసేందుకు సిద్ధపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ భూవివాదం వెనక ఎంతో మంది బడా నాయకుల హస్తం కారణంగానే అధికారుల దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కోట్ల విలువ చేసే ప్రజాప్రయోజన భూమిని భూకబ్జాదారుల నుంచి కాపాడి తిరిగి ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

**వివాదాస్పద భూమిపై సమగ్ర దర్యాప్తు జరపాలి : రేణికుంట్ల దుర్గా ప్రసాద్, గ్రామస్తుడు**

ఎల్లాపూర్ శివారు సర్వే నెంబర్ 246/1లో గల చేపల ఉత్పత్తి కేంద్రం భూమిపై రెవెన్యూ, ఫిషరీస్ అధికారులు సంయుక్తంగా సమగ్ర విచారణ జరిపి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుడు రేణికుంట్ల దుర్గా ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లాపూర్ ఫిష్ ఫాం స్థలం ఎవరిదో అధికారులు తెల్చి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రయోజనాలకు ఉపయోగించిన భూమి తిరిగి ఎందుకు కబ్జాకు గురవుతుందన్నారు.

ఇనాం భూమిపై సమగ్ర విచారణ జరిపి తిరిగి గ్రామానికి అప్పగించే వరకు ఊరుకునేది లేదని ఎల్లాపూర్ ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి ద్వారా నిరంతర పోరాటానికి సిద్ధపడతామని అధికారులను హెచ్చరించారు.

## ప్రణాళిక ప్రకారం గొర్రెలు పంపిణీ చేయాలి : జీఎంపీఎస్

**నవతెలంగాణ-దామెర**

రాష్ట్ర ప్రభుత్వం గొర్ల పంపిణీకి ప్రణాళిక రూపొందించుకొని నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కమిటీ విస్తతస్థాయి సమావేశము వంగా రవి అధ్యక్షతన పోచమ్మ గుడి ఆవరణలో జరిగినది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన లింగయ్య మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో గొర్రెలు పంపిణీ చేస్తామని చెప్పి సగం మందికి ఇచ్చి మిగతా సగంమందికి పంపిణీ చేయకుండా కాలయాపన చేసిందని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ చేయాలని లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గొర్ల కాపరులు 1,16,000 మంది ఉండగా హనుమకొండ జిల్లాలో 1117 మంది గొర్రెల మేకల పెంపకం దారులు ఉన్నారని వారు అప్పులు తీసుకొచ్చి డీడీలు కట్టి రెండేళ్లు అవుతున్నప్పటికీ తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరిగాయి తప్ప గొర్ల పంపిణీ ని ప్రభుత్వం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ గొర్లు మేకలకు సకాలంలో వైద్య సేవలు అందించేటట్లు చూడాలని ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.

**నూతన మండల కమిటీ ఎన్నిక ....**



గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు, సలహాదారులుగా టి.శ్రీనివాస్, పెంట రవి, మెరుగు శివ, అధ్యక్షులుగా మిరియాల రవి, ఉపాధ్యక్షులుగా గాలి సత్యం, పెరుగు రవి, ప్రధాన కార్యదర్శిగా గాలి రాజు, సహాయ కార్యదర్శిగా బత్తిని రాజు, బైకాని రాజు, గడల కొమురయ్య, కోశాధికారిగా ఎల్లబోయిన రాజు, సభ్యులు ఓదెలు, మల్లయ్య, మిర్యాల రమేష్, మేకల దేవేందర్, పెద్ద బోయిన మల్లయ్య, మెరుగు శ్రీనివాస్, కన్నబోయిన బిక్షపతి, వంగా సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రతిభావంతులు : చైర్‌పర్సన్



**నవతెలంగాణ-పరకాల**

విద్యతో ప్రతిభావంతులవుతారని మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవ్వోపా ఆధ్వర్యంలో గణిత శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ అధ్యక్షతన ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల విద్యాభర్తలకు గణిత శాస్త్ర టాలెంట్ పరీక్ష నిర్వహించగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతిభావంతులు కావాలంటే విద్య ఒకటే సరైన మార్గం అని అన్నారు. సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలన్న ,మంచి ఉద్యోగాలు సాధించాలన్న అందుకు ఒకటే మూలం విద్య అన్నారు. పేదరికం విద్యకు ఎప్పుడు అడ్డు కాదని మనం ఎంచుకున్న లక్ష్యాలు మన ప్రతిభకు ప్రతిరూపం విద్య అని అన్నారు. అనంతరం గణిత శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విక్టరీ రాజు, అవ్వపో టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు శివకుమార్, రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ స్వాగతం, వీడ్కోలు



**నవతెలంగాణ-వేలేరు**

బదిలీపై నూతనంగా ఎర్రబెల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు బదిలీపై వచ్చిన హెచ్ఎం చంద్రమౌళి ఉపాధ్యాయులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ బదిలీపై వెళుతున్న ఏస్ఏలు ఎ.మాధవి, అనంతుల శ్రీనివాస్‌లకు బుధవారం హెచ్ఎం మొగిలిచర్ల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ గూడ కవితా రాజ్‌కుమార్ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. గెజిటెడ్ హెచ్ఎంగా పదోన్నతి పొందిన ఆడెపు మాధవి, శ్రీనివాస్‌ల సేవలు మరువ లేవనివన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, మహిపాల్ పట్నాయక్, మన్మోహన్, కోటేశ్వర్, రాజ్ కుమార్, సునీత, జ్యోతి, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికేర్ ఆసుపత్రిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

గ్రేటర్ వరంగల్ పరిధి హంటర్ రోడ్డులోని మెడికేర్ ఆసుపత్రి, ఫాదర్ కొలొంబో వైద్యకళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లోడి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రెవరన్ ఫాదర్ ఎన్నారెడ్డి, వైద్య కళాశాల డైరెక్టర్ ఫాదర్ తరుణ్‌రెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్ ఫాదర్ జి.చిన్నప్పరెడ్డిలు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.

అనం తరం వారు మాట్లాడుతూ ఏసు మార్గం అందరికి అనుసరనీయమన్నారు. క్రిస్మస్ పండుగా క్రైస్తవులకు ఎంతో ముఖ్యమైన పండుగ అని ప్రతి క్రైస్తవ కుటుంబం భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసి ఏసు మార్గాన్ని అనుసరిస్తారని అన్నారు. ఎంతో మందికి ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందించడమే కాకుండా సబ్సిడీపై పరీక్షలు చేసి మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుంతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ప్రతిభకనబర్చిన క్రైస్తవులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కొలొంబో నర్సింగ్ కళాశాల డైరెక్టర్ రెవరన్ ఫాదర్ బలత్తా రాజిరెడ్డి, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేందర్‌రెడ్డి, ఫ్యాకల్టీ సిబ్బంది, డాక్టర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రంపాడ్ జాతరలో శాశ్వత మరమ్మతులు కరువేనా ?

- మంత్రి కొండా సురేఖతోనైనా పర్యాటక కేంద్రంగా మారేనా ?



**నవతెలంగాణ-ఆత్మకూర్**

సమ్మక్క జన్మస్థానమైన అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరను పర్యాటక కేంద్రంగా మారుస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటి మూటలేనా.. ఇంతవరకు అభివృద్ధి పనులు చేపట్టకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మేడారం జాతర తర్వాత రెండవ అతిపెద్ద జాతరైన అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ వన దేవతలను 2003లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడగానే సమ్మక్క జన్మస్థానాన్ని శాశ్వత మరమ్మతులతో పర్యాటక కేంద్రంగా మారుస్తామని హామీలిచ్చిపోయారు. రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన కూడా సమ్మక్క జన్మస్థానాన్ని దర్శించుకోలేదు. పర్యాటక కేంద్రంగా మార్చలేదని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సైతం పట్టణానికి సమీపాన ఉన్న అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ జాతరను పర్యాటక కేంద్రంగా మార్చి వనదేవతల మొక్కు చెల్లించు కుంటానని పలు మార్లు హామీలు ఇచ్చారు. పెద్దగా అభివద్ధి చేయలేదంటూ భక్తులు అంటున్నారు. చుట్టూ పది ఎకరాల స్థలం కొనుగోలు చేసి హరితహారంలో మొక్కలు పెంచి ప్రకతి వనముగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి వనదేవతల సాక్షిగా అభివద్ధి చేస్తానని హామీలు ఇచ్చారని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అంటున్నారు. కనీసం దేవాలయానికి వచ్చే హుండి ఆదాయంతో పాటు టెండర్ల ద్వారా వచ్చే నిధులతో అయినా స్థలాలను కొనుగోలు చేసి అభివృద్ధి చేయలేదని భక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఇక్కడ ఎమ్మెల్యే ఉన్న సమయంలో జాతరకు ఆనుకొని ఉన్న స్థలానికి కొనుగోలు చేసేందుకు 2 లక్ష రూపాయలు దేవాలయం ఆదాయం నుంచి తీసిన డబ్బులు అడ్వాన్స్ ఇచ్చారని మాజీ ఎంపీటీసీ బోరింగ్ స్వామి తెలిపారు. ఎమ్మెల్యే గెలిచిన చల్ల ధర్మారెడ్డి వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసి సమ్మక్క సారలమ్మ దయతో గెలిచానని జాతరనుఆదర్శంగా అభివృద్ధి చేసానని భక్తుల సమక్షంలో హామీలిచ్చారు.తొమ్మిదేళ్ల అధికారంలో ఉన్నా కూడా చుట్టుస్థలాలను కొనుగోలు చేయలేదు అభివృద్ధి చేయలేదని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, సమ్మక్క సారలమ్మ భక్తులు విమర్శించారు.

జాతరకు సమీపంలో ఉన్న రెండు చెరువుల్లో భక్తులకు స్థానాలు చేసేందుకు ఎంతో అణువుగా ఉండేది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరువులోని మట్టిని మొరాన్ని దోపిడీచేసి గుంత లుగా మార్చారని అక్కంపేట, అగ్రంపాడు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో భక్తులకు జాతర సమయంలో స్థానాలు చేయకుండా రెండు చెరువులు గుంతలు ఏర్పడడంతో వర్షంనీటికి నిండిపోయింది . మహిళలు భక్తులు చిన్నపిల్లలు స్థానము చేసేందుకు పోతే జారీ పడితే ప్రమాదం జరుగుతాయని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అంటున్నారు. గతంలో కొండసురేఖ మొదటిసారి గెలవగానే అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరను ఆదర్శంగా అభివద్ధి చేయడంలో భాగంగా చుట్టూ పక్కలున్న స్థలాన్ని కొనుగోలు చేసి ప్రహరీ గోడ నాలుగు గేట్లను ఏర్పాటు చేసి భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. మంత్రి కొండ సురేఖ తోటే సమ్మక్క జన్మస్థానం అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర పర్యాటక కేంద్రంగా మారుతుందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అంటున్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**నవతెలంగాణ-శాయంపేట**

రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని ఎంపిడిఓ ఆమంచ కష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సిహెచ్‌సీ పరకాల బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా ఎంపీడీవో కష్ణమూర్తి, టీఏ రామన్న, కంప్యూటర్ ఆపరేటర్ వినయ్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కీర్తి అనిత పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **TATIKONDA SHIRISHA D/o TATIKONDA RAJAMOULI (old Name)**, R/o.5-11-1057/1, SAGARA COLONY, POCHAMMAKUNTA, HANAMKONDA DIST HANUMAKONDA 506009-T.S INDIA. Have Chenged my Name after marriage as **POLOJU ANUSHA W/o RAMAMURTHY POLOJU (New name)** all purpose.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ శివశంకర్ అన్నారు. బుధవారం మండలంలోని గోపాల్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ మధు ప్రసాద్ అధ్యక్షతన భారత్ సంకల్పయాత్ర సంక్షేమ పథకాలపై కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను చిత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించి అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగేశ్వరరావు, సీసీ విజయలక్ష్మి, వార్డ్ మెంబర్ నవీన్, సెంట్రల్ బ్యాంక్ బీసీ సందెల కవిత, సిబ్బంది ఇమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**నవతెలంగాణ-పాలకుర్తి**



మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన మద్దికుంట్ల చంద్రయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడంతో బుధవారం అమ్మా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేయూత నిచ్చారు. మండలంలోని గూడూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న చిదురాల (గడ్డం) శ్రీనివాస్ సహకారంతో 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను అందజేశామని ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌కు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి జీడి హరీష్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి సురేఖను కలిసిన ఇందిర

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**



దేవాదాయ శాఖ, అటవీ, పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖను, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామ అభ్యున్నతికి సహకరించాలి

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

గ్రామ అభ్యున్నతికి సహకరించాలని శివునిపల్లి సర్పంచ్ బూర్ల విష్ణు కోరారు. బుధవారం ఆయన గ్రామంలోని 1వ వార్డును సందర్శించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అక్కడక్కడా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, యూత్ నాయకులు ప్రదీప్, జీపీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

డివిజన్ కేంద్రంలోని శివాజీ విగ్రహ ధ్వంసానికి పాల్పడిన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంఘాల ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల నాగరాజు, సదానంద చారి, గణేష్, అరవింద్, సందీప్, శరత్, ప్రదీప్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌సీఐఎఫ్ ఛైర్మన్ మెడల్ పురస్కారాలు

**నవతెలంగాణ-జనగామ**

లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థలో ప్రతిష్టాత్మకమైన లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ మెడల్ అవార్డు 320-ఎఫ్ జిల్లా తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు, ఆయన క్యాబినెట్‌లో ఎల్‌సిఐఎఫ్ విభాగం జిల్లా కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించిన లయన్ శ్రీరాం శ్రీనివాస్ ఎంపికయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి బీభత్సాలు జరిగినా తక్షణ సహాయం అందించడమే కాక పర్మినెంట్ సేవా పథకాలకు నిధులు వితరణ చేసే ఎల్‌సిసిఎఫ్ సంస్థకు గత సంవత్సరం 320-ఎఫ్ జిల్లా నుండి 45,135 అమెరికన్ డాలర్లు విరాళం సేకరించి అంతర్జాతీయ కేంద్రానికి పంపి జిల్లాలో చరిత్ర సష్టించారు. గత ఏడు సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ఈ జిల్లాలో ఈ పాటి నిధులు సేకరించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇటీవల బాంగ్లాదేశ్ లోని ఢాకా నగరంలో జరిగిన ఇండియా సౌత్ ఆసియా మిడిల్ ఈస్ట్ దేశాల సమ్మేళనంలో ఎల్‌సిఐఎఫ్ సంస్థ ఇంటర్నేషనల్ చైర్మన్ బ్రియాన్ శిహాన్ 320 మల్టిపుల్ జిల్లా ఛైర్మన్ తీగల మోహన్ రావుకు అందజేశారు. ఈ నెల 21న హైదారాబాద్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు కన్న పరుశరాములు, శ్రీరాం శ్రీనివాస్‌కు ప్రధానం చేస్తారు.

## సర్పంచ్ భాస్కర్‌కు మాతృ వియోగం

**నవతెలంగాణ-లింగాలగణపురం**



మండలంలోని నాగారం గ్రామ సర్పంచ్ బోట్ల భాస్కర్ తల్లి బోట్ల నర్సమ్మ గుండెపోటుతో మరణించారు. బుధవారం నర్సమ్మ పార్థివ దేహానికి పూల మల వేసి జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**కాంగ్రెస్ నాయకుల పరామర్శ...**



మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు శివ కుమార్, ఆర్‌జీపీఆర్‌ఎస్ జిల్లా చైర్మన్ సాదం విజయ్ మనోహర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిటకోరు సంపత్, మండల అధికార ప్రతినిధి బీమరాజు, ప్రచారకార్యదర్శి నీలం మోహన్, పడిదే రాజశేఖర్, యూత్ కార్యదర్శి బొట్ల మధు, నాగారం గ్రామశాఖ అధ్యక్షులు మిద్దెపాక నాగేష్, దండు ఉపేందర్, మోటికే తిరుపతి, మాజీ సర్పంచ్ శ్రీశైలం తదితరులు పరామర్శించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నవతెలంగాణ-తరిగొప్పుల**



మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఎడ్ల యాదమ్మ గత 15 రోజుల నుండి అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. కుటుంబ పరిస్థితిని చూసిన గ్రామ సర్పంచ్ బెల్లం రాజు, గ్రామస్తులు కలిసి ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో టెంట్ హౌస్ వ్యాపారి అల్లిబిల్లి కాసిం మృతురాలి అంత్యక్రియల నుండి దశదినకర్మ వరకు టెంట్ సామాగ్రిలు ఉచితంగా అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగుల సమ్మయ్య, తుపాకుల సంపత్, యూత్ అధ్యక్షుడు బెల్లం అనిల్, సోషల్ మీడియా కన్వీనర్ గుడిపాటి కృష్ణకుమార్, నిడిగొండ ప్రభాకర్, బెల్లపు వెంకటయ్య, బెల్లపు నరసయ్య, బెల్లపు కనకయ్య, జోడుముంతల నరసయ్య, ఎర్రవెల్లి అంజయ్య, ఎర్రవెల్లి కిష్టయ్య, ఎర్రబెల్లి ప్రభాకర్, మేక ఐలయ్య, అల్లిబిల్లి ఆంజనేయులు, నరసింహులు, పల్లె అయోధ్య, ఇరుమళ్ళ సంపత్, బత్తిని జగన్, ఇరుమళ్ళ కుమార్, ఎంగల గట్టయ్య, ఆలేటి కుమార్, మ్యాక సంపత్, పెద్ది బీరప్ప, తుపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

నేడు లింగాలఘనపురం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ అధ్యక్షత ఉదయం11 గంటలకు జరుగుతోందని ఎంపీడీవో సురేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖ అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# మోడీ హటావో... దేశ్ బచావో...

## పార్లమెంట్ ముట్టడిలో కాంగ్రెస్ శ్రేణులు







**నవతెలంగాణ-పాలకుర్తి**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మోడీ హటావో దేశ్ బచావో కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలపై రాజ్యసభలో సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభ సభ్యులను సస్పెండ్ చేయడం అవివేకమన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణచి వేసేందుకే కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘనపూర్ :** పార్లమెంట్ ముట్టడిలో నియోజక యువజన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

**కొడకండ్ల :** రాజ్యసభ సభ్యుల సస్పెన్షన్‌కు నిరసనగా, పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, నిరుద్యోగం, జిఎస్‌టి బాదుడు, రాజకీయ నాయకులపై ఈడి దాడులకు నిరసనగా మోడీ హటవో దేశ్ బచావో అనే నినాదంతో బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాతో పాటు పార్లమెంట్ ముట్టడిలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దరవత్ రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్, పెద్దవంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిసు హరికృష్ణ, కమలాకర్, దుర్గేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లింగాలఘనపురం :** యువజన కాంగ్రెస్ రాష్ట్రా అధ్యక్షులు శివసేన రెడ్డితో కలిసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం పార్లమెంట్ ముట్టడి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, స్టేషన్‌ఘనపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బస్వగాని అనిల్ గౌడ్, జనగామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- పాలకుర్తి మండలానికి చేరిన దేవాదుల సాగునీరు

**నవతెలంగాణ-పాలకుర్తి**

ఖరీఫ్ పంటల సాగు కోసం దేవాదుల వరద కాలువ ద్వారా సాగునీరు అందించాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు వేడుకోవడంతో స్పందించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సాగునీటి విడుదలకు చర్యలు చేపట్టారు. స్టేషన్‌ఘన్పూర్ రిజర్వాయర్ నుండి పాలకుర్తి మండలం చెన్నూరు రిజర్వాయర్‌కు దేవాదుల వరద కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడంతో నీటిపారుదల శాఖ అధికారులు సాగు నీటిని విడుదల చేశారు. బుధవారం పాలకుర్తి మండలానికి సాగునీరు చేరడంతో కాలువలన్నీ జలకళలాడుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులు సాగు చేసుకునే పంటలకు దేవాదుల వరద కాలువ నుండి వచ్చే సాగునీరు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దేవాదుల కాలువకు అందుబాటులో ఉన్న కుంటలను చెరువులను రైతులు నింపుకోవాలని, నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సాగునీటి విడుదలతో పాలకుర్తి, దేవరుప్పుల మండలాల్లోని పలు గ్రామాల రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. వరద కాలువల్లో సాగునీరు రాదని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను రైతులు, ప్రజలు నమ్మవద్దని, రైతు సంక్షేమానికే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సాగునీటి విడుదల కోసం కృషి చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**నవతెలంగాణ-జనగామ**

పలు అభివద్ధి పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వీడి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్ అన్నారు. బుధవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని జరుగుతున్న పనులను జిల్లా అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. బృహత్ పట్టణ ప్రకృతి వనాన్ని (బిపివి),డంపింగ్ యార్డ్‌లో బయోమైనింగ్ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని (ఎఫ్ఎస్‌టిపి), వాటర్ ఫిల్టర్ బెడ్‌లోని నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించి పట్టణానికి మంచినీరు అందిస్తున్న నీటి శుద్ధి గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణ కేంద్రంలోని హనుమకొండ రోడ్‌లో నిర్మాణంలో వున్న మోడల్ వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ యార్డు నిర్మాణ పనులను, స్మశాన వాటిక ప్రాంతాలను ఇంచార్జ్ మున్సిపాలిటీ కమీషనర్ చంద్రమౌళితో కలిసి పరిశీలించారు. నెల్లుట్ల ప్రాంతంలోని మురికి నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించుటకు గాను స్థలాన్ని, జరుగుతున్న పనులు పురోగతి,వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.సమస్యలుఏమైనా ఉన్నట్లైయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పనులలో జాప్యం జరుగకుండా చూడాలని, పనులను వేగవంతం చేసి, క్రమం తప్పకుండా నిర్మాణాలు నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్‌తో మున్సిపల్ ఏఇ మహిపాల్, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు నమోదు పకడ్బంధీగా నిర్వహించాలి

- స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓ రాంమూర్తి

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

ఏలాంటి తప్పిదాలు లేకుండా పకడ్భంధీగా ఓటరు నమోదు నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్టేషన్‌ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి వాసం రామ్మూర్తి ఆదేశించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సవరణ-2024లో భాగంగా బుధవారం బూత్ స్థాయి అధికారులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చూడాలన్నారు. సవరణలు, మార్పులు, చేర్పుల కోసం వచ్చిన దరఖాస్తులను బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.ఆయా గ్రామాల పరిధిలోని బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి సమగ్ర సర్వే చేపట్టాలని సూచించారు. బాధ్యతగా విధులు నిర్వర్తించి, ఏలాంటి అవకతవకలకు తావు లేకుండా విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిటి విజయకుమార్,ఆర్ఐ రవీందర్, శిక్షణ నిపుణులు పి. రాజేందర్, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎలక్ట్రికల్ దుకాణంలో చోరీ

**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

మండల కేంద్రంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఓ ఎలక్ట్రికల్ దుకాణంలో చొరబడిన దొంగలు సుమారు రూ.65 వేలు అపహరించినట్లు దుకాణం యజమాని చాగంటి రాజు తెలిపారు. స్థానిక బస్టాండ్ సమీపంలోని శ్రీ లక్ష్మీ ప్రసన్న ఎలక్ట్రికల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. రోజూలాగే రాత్రి దుకాణానికి తాళాలు వేసి, వెనుకాల ఇంట్లో నిద్రించారు. ఉదయం దుకాణం తీయడానికి తాళాలతో వచ్చిన రాజు గమనించగా, తీసివున్న షట్టర్ చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే అక్కడికి వచ్చిన పోలీసులు, క్లూస్ టీం చోరీకి గురైన దుకాణం, చుట్టుపక్కల దుకాణాల ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి, సంఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరించారు. ఏసీపీ శ్రీనివాస రావు కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో అర్ధరాత్రి దొంగలు దుకాణం షట్టర్‌ను కొంత భాగం పైకి లేపి, నేరుగా దుకాణంలోని గల్లా పెట్టె వద్దకు వెళ్ళి, డబ్బులు చోరీ చేసినట్టు దుకాణంలోని సీసీ కెమెరాలకు గమనించారు. గల్లా పెట్టెలో సుమారు రూ. 65వేలకు పైగా పోయినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కూత వేటు దూరంలో పోలీస్‌స్టేషన్, నిత్యం ప్రజలు తిరిగే ఇలాంటి ప్రదేశాల్లో చోరీ జరగడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రాత్రి వేళల్లో పకడ్బందీగా పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసులను వేడుకుంటున్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

**నవతెలంగాణ-జనగామ**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమంలోపాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. బుధవారం జనగామ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంతో పాటు జనగామ జిల్లా ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన కుటుంబాలకు అండగా నిలవడం కోసం, వారికి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చేందుకు సమావేశంలో చర్చించారు. అంతకు ముందు తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అమరులైన కుటుంబాలకు అండగా నిలబడి ఆత్మస్థైర్యాన్ని ఇచ్చే విధంగా ప్రభుత్వం భరోసానివ్వాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్స్ ఉద్యమకారులను గుర్తించి పెన్షన్, ఉచిత బస్సు, ట్రైన్ పాస్ అందించాలన్నారు. ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య ఉద్యోగాలు కల్పనకు తెలంగాణ ఉద్యమ ఐక్య కార్యాచరణను ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ప్రాంత తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.





## ఆకట్టుకున్న క్రిస్మస్ వేడుకలు

**నవతెలంగాణ-పాలకుర్తి**

క్రిస్మస్ వేడుకల సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో గల కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారుల ప్రదర్శన అలరింప చేశాయి. ఈ సందర్భంగా కార్మెల్ చర్చి ఫాదర్ రాజారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు అందరివాడన్నారు. సమాజ శ్రేయస్సు కోసమే ఏసుక్రీస్తు కృషి చేశాడని తెలిపారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను అభినందించారు. కార్మెల్ పాఠశాలలో అనుభవమైన ఉపాధ్యాయులచే విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. ప్రతీ విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మెల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి మదర్ జియో, సీనా, సుపీరియర్ సౌమ్య, బ్లేస్సి, మఎర్లఏట్, కీర్తన, డిలీత్, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నవతెలంగాణ-పాలకుర్తి**

మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన మద్దికుంట్ల చంద్రయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడంతో బుధవారం లక్ష్మీనారాయణ పురం సర్పంచు మల్యాల సరిత పరుశరాములు, ఉప సర్పంచ్ బొడిగ ప్రదీప్, కారోబార్ గుండెవేని కుమారస్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మజ్జిగ కుమార స్వామిలు మృతుడి కుటుంబ సభ్యులకు 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడి కుటుంబానికి సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు.



## అమ్మాయిలను రక్షించడంలో...
## అంగన్వాడీల పాత్ర కీలకం

- మహిళా సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఆర్.వరలక్ష్మి

**నవతెలంగాణ-మరిపెడ**

అమ్మాయిలను రక్షించడంలో అంగన్వాడిల పాత్ర కీలకంగా ఉండాలని మహిళా సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఆర్.వరలక్ష్మి అన్నారు. బుధవారం మరిపెడ మండలం గిరిపురం గ్రామ రైతు వేదికలో ఐసిడిఎస్ మరిపెడ ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో-బేటి పడావో అనే అంశంపై అవగాహన కార్యక్రమం మహిళా సాధికారత కేంద్రం సభ్యులు అరుణ రాకేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి మాట్లాడుతూ అమ్మాయిల రక్షణలో అంగన్వాడి పాత్రను వివరించారు. గర్భిణీలకు, బాలింతలకు, పోషకాహారం, అమ్మాయిల పట్ల వివక్షత చూపించకుండా తల్లులు ఇద్దరినీ సమానంగా పెంచినట్లయితే ఆడపిల్లలు వివక్షకు గురికాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. అమ్మాయిని రక్షించండి... అమ్మాయిని చదివించండి... మహిళా పథకాల గురించి, ఆడపిల్లలు పుట్టిన తరవాత వాళ్ళకి సంబంధించిన పథకాలు, బాల్య వివాహాలు, హెల్ప్‌లైన్ నంబర్స్ 1098, 181, 100, 14567 గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష, ఐదుగురు సూపర్వైజర్లు, ఆగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON**
**OS NO. 510 OF 2023**

BETWEEN:
Chadagonda Rajender Reddy
Chadagonda Maaksharth Reddy
...Plaintiff

AND

1)To whom so Ever it may Concerned
2) Labcorp Drug Development India private limited, Navi Mumbai
...Defendent's

**NOTICE**

The plaintiff is filed the above suit against The Defendant's for Declaration of declaring that he is Legal Heir of Makkena Vamsilakshmi, The above case is posted on 28/12/2023 at 10.30 AM. before the Hon'ble court for objections if any. If anyone having objection's in the above case They are appear before The Hon'ble Court in person(or) Through Advocate failing a which the Hon'ble Court Passed Appropriate order's That No one if having any objections for declaring the plaintiff as Legal heir of deceased.

**// By order of the Hon'ble Court/**
**Sd/- KALAKUNTLA SRINIVAS**
B.A, LL.B.
**Court complex, Jangaon**
**Cell: 9440102949**

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | డిసెంబర్ 21, 2023 | www.navatelangana.com



## మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సోదరుడు పెద్దతండా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గుగులోత్ కిషన్ నాయక్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందగా కేసముద్రం, మహబూబాబాద్ మండల నాయకులు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు టీఐఎస్ రాష్ట్ర నాయకులు డోలి సత్యనారాయణ, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రైతు సమన్వయ మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్, గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, డాక్టర్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మరిపెడ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జేడీగా పెండెం గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా బాలనాగు నవ్య వ్యవహరించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉపాధ్యాయులై ఆకట్టుకునే విధంగా బోధించారు. విద్యార్థి ఉపాధ్యాయులు పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని, ఉపాధ్యాయులకు ధీటుగా బోధించామని, తాము కూడా భవిష్యత్తులో ఉపాధ్యాయులై సమాజ సేవలో పాల్గొంటామని ఆశాభావం వ్యక్తంచేశారు. డీఈవోగా దేవి, డిప్యూటీ డిఇఓగా ఉష, ఎంఈఓగా వైశాలిలు పాఠశాలను సందర్శించి బోధనను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నెట్ బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రానికి చెందిన సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థులు నెట్ బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఫాదర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 19న తొర్రూర్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ జిల్లాస్థాయి నెట్ బాల్ పోటీలలో 14,17 వయస్సు విభాగంలో సెయింట్ జోన్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 21న రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు సెయింట్ జోన్స్ విద్యార్థులు 14 సంవత్సరాల విభాగంలో వాంకుడోత్ జీవన్, ఇస్లావత్ రోహిత్, ఎండి ఆల్తాఫ్, ఎండి ఆఫ్తాఫ్, ధరావత్ అఖిల్, 17 సంవత్సరాల విభాగంలో వాంకుడోత్ రత్నం, ధరమ్ సూత్ వంశీ, దిలీప్, చరణ్ ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల సెయింట్ జాన్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఫాదర్ కిరణ్ కుమార్ రెడ్డి, పీఇటిలు వెంకటేశ్వర్లు, సంపత్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేశారు.



## నూతన ఆనకట్టను వెంటనే నిర్మించాలి

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని అజ్మీర తండా గ్రామపంచాయతీ శివారు ఆనకట్టతండ దగ్గర వరద తాకిడికి కొట్టకపోయిన ఆనకట్టని వెంటనే నిర్మించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అధికారులను కోరారు. బుధవారం ఆనకట్ట తండా పక్కన పాలేరు వాగుపై ఇటీవల కాలంలో వరద తాకిడికి ధ్వంసమైన ఆనకట్టను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. డిసెంబర్ 12న స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ఆనకట్ట తండాను రైతుల కోరిక మేరకు ఆయన సందర్శించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు కదిలి వచ్చారు. పాలేరు వాగుపై ఉన్నాఆనకట్ట ప్రాంతాన్ని ఇంజనీర్ అధికారుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్ రావు మాట్లాడుతూ ఈఆనకట్ట కింద2 వేల ఎకరాల ఆయకట్టు ఉంటుందని సుమారు 1200 మంది రైతులు యానకట్ట కింద సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాత ఆనకట్టను మరమ్మతులు చేయాలంటే 2 కోట్లు ఖర్చు వస్తుందని అంచన వేశారు. అది కాకుండా కొత్తది నిర్మించాలంటే సుమారు 6 కోట్లు ఖర్చయ్యే అంచనాలను ప్రభుత్వాన్నికి నివేదిస్తామని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తామన్నారు. కాగా ఈ ప్రాంతంలో రైతులకు ఇబ్బంది కలగకుండా, పాత వాటిని మరమ్మతులు చేయకుండా, నూతన ఆనకట్టను నిర్మించాలని ఈ ప్రాంత రైతులతో కలిసి రఘువీరారెడ్డి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు డీఈ సంజీవ, ఎఇ నరేందర్ బాబు, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అజ్మీర శ్రీను నాయక్, కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు భుక్య శ్రీనివాస్, బంగారయ్య, నెహ్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- ఎస్సై గుండ్రాతి సతీష్

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై గుండ్రాతి సతీష్ అన్నారు. బుధవారం నర్సింహులపేట మండలం కౌసల్య దేవిపల్లి ఆకేరు వాగు పరివాహక ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు స్థానిక తహసీల్దార్ వివేక్‌తో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న పది ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడారు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా కేసులు నమోదుచేస్తామని చెప్పారు. ఇసుక రవాణా చేయాలంటే తప్పనిసరిగా అనుమతులు అవసరం అన్నారు. ఈ దాడుల్లో ఆర్ఐ సైదులు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, పోలీస్ సిబ్బంది రవి, విజయ్, రమేష్‌లు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసిన స్టాలిన్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండలం అమీనాపురం గ్రామానికి చెందిన స్టాలిన్ హైదరాబాద్ మగ్దూంభవన్‌లో కొత్తగూడెం శాసన సభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన తెలంగాణ అసెంబ్లీ ప్యానెల్ స్పీకర్‌గా ఎంపికైన సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు అడ్డా కేటాయించాలి

- సీఐటీయూ అధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రానికి ఉపాధి కూలీ కోసం రోజు వారీగా వస్తున్న భవన నిర్మాణ కార్మికులకు అన్ని సౌకర్యాలతో అడ్డాను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తడ బోయిన శ్రీశైలం డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు అడ్డా స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అధ్వర్యంలో బుధవారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుండి బిల్డింగ్ పనుల కోసం మండల కేంద్రానికి వచ్చిన కార్మికులకు అడ్డా స్థలం లేకపోవడం వలన కార్మికులు అనేక అవస్థలుపడుతున్నారని, కార్మికులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు భవన నిర్మాణ కార్మికులకు అడ్డా స్థలం తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు వెల్ఫేర్ బోర్డులో కార్డు లేనటువంటి కార్మికుడు కార్డు తీసుకోవాలని కార్డు ఉన్న కార్మికుడు సరైన టైంలో రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. భవన నిర్మాణ రంగంలో ఉన్నటువంటి నిధులను కార్మికులకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. గత తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు కార్మికులకు మోసం చేసి రావాల్సిన బెనిఫిట్స్‌ను పూర్తిగా ఇవ్వకపోగా నాటి కార్మిక శాఖ మంత్రి లక్ష బైకులు ఇస్తామని మంత్రి మల్లారెడ్డి కార్మికుల మోసం చేశారని విమర్శించారు. కార్మికుల సంక్షేమాన్ని మరిచిన బీఆర్ఎస్‌కు ఎన్నికలలో కార్మికులు సరైన బుద్ధి చెప్పారని, ప్రజలు ఎన్నుకున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సమస్యలపై స్పందిస్తూ కార్మిక మంత్రిని త్వరలో ప్రకటించాలని, రాష్ట్రంలో, జిల్లాలో వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేయాలని, ప్రతీ మండలానికి అడ్డా స్థలాలు, షెడ్లు, మంచినీటి వసతిని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గారె కోటేశ్వరావు, శ్రీశైలం, ప్రసాద్, కొనుగోటి యాకన్న, సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు మౌలానా, రవీందర్, కంట్టెం వెంకన్న,జడ శ్రీను, వీరయ్య, సత్తి, లల్లా, ఏసు మేస్త్రీలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో పర్యవేక్షణ కరువు

- డీఆర్‌డీఓ, ఏపీడీ శాంత కుమారీ

నవతెలంగాణ-మరిపెడ



మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పనులలో అధికారుల పర్యవేక్షణ లేదని అంతేగాక పారదర్శకత లోపించిందని డిఆర్డిఏ ఏపీడీ శాంత కుమారి అన్నారు. బుధవారం మండల పరిషత్ ఆవరణంలో 13వ విడత మండల సామాజిక వేదిక సభ మండలాధ్యక్షురాలు గుగులోతు అరుణ రాంబాబుల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీడి శాంతకుమారి మాట్లాడుతూ ఎండాకాలంలో కూలీల వెంటబడి పనులు చేయించిన ఉపాధి సిబ్బంది, రికార్డుల నమోదు చేయడంలో మీకు వచ్చిన ఇబ్బంది ఏంటని టెక్నికల్ సిబ్బందిని పంచాయతీ కార్యదర్శులను ఆమె ప్రశ్నించారు. అదే సందర్భంలో మా గ్రామంలో గ్రామ సభ నిర్వహించకుండానే ఏలా సభ నడుపుతున్నారని పలు గ్రామాలకు చెందిన వారు అధికారులను ప్రశ్నించారు. భూక్యా తండాలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ఆ గ్రామానికి చెందిన యువకులు వినతి పత్రాన్ని అందించారు. అంతేగాక తాళ్ల ఊకల్, దంటకుంటతండా, గాలి వారిగూడెం, లక్ష్మాతండా, తదితర జిపిలలో ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరిగాయని ఆ గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలు మండల సభలో ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైతే అవినీతి జరిగిందో వారిని ఎవరిని వదిలిపెట్టమని అందరిపై చర్యలు తీసుకుంటామని అవసరమైతే రికవరీ చేయిస్తామని డిఆర్డిఏ ఏపీడి శాంత కుమారి ఫిర్యాదుదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్ నాయక్, ఎంపీడీవోలు కే.ధనసింగ్, సింగారపు కుమార్, ఏవిఓ ఎన్.యాకూబ్, అబుడ్స్ మేన్ జిల్లా అధికారి బెస్త ఆదాం, ఏపీఓ మంగమ్మ, ఎస్ఆర్పీలు, సురేష్, నరసయ్య, డిఆర్పీలు, పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- డీఎంహెచ్‌వో అంబరీష

నవతెలంగాణ-మహబూబాబాద్



వివిధ అనారోగ్య కారణాలతో పిహెచ్‌సీకి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డిఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష క్వాలిటీ అసెస్మెంట్ మేనేజర్ శృతి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ ఆధ్వర్యంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు, పల్లె దవఖాన వైద్యాధికారులకు, నేషనల్ క్వాలిటీ స్టాండర్డ్స్, జాతీయ నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్‌కి నాణ్యమైన వైద్య సేవలు, క్లినికల్ సర్వీసెస్, ట్రీట్మెంట్ ప్రోటోకాల్స్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటీ మేనేజ్మెంట్‌పై అవగాహన కల్పించారు. జిల్లాలో నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 15 హెల్త్ వెల్నెస్ సెంటర్స్ కోసం ప్రపోజల్‌పంపడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గంగారం,కోమట్లగూడెం, కేసముద్రం, కొత్తగూడ హెల్త్ వెల్నెస్ సెంటర్లు వడ్డేకొత్తపల్లి, గున్నెపల్లి, కందికొండ, వెన్నారం, మర్రిగూడెం, కంబాలపల్లి బాలాజీపేట, అమన్గల్, కోరుకొండపల్లి, నరసింహులగూడెం, బత్తులపల్లి, వేలుబెల్లి, కామారం, మర్రిగూడెం, దుబ్బగూడెం, మొదలగు కేంద్రాలు హెల్త్ వెల్నెస్ సెంటర్లు ఎన్‌పాస్ కోసం ప్రపోజల్స్ పంపడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, డాక్టర్ నాగేశ్వరరావు, పిఓ ఎన్కోస్ మేనేజర్ శృతి, డాక్టర్ సాగర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డ బోయిన శ్రీనివాస్, కె.వి. రాజు, హెల్త్ ఎడ్యుకేటర్, డిపిఓ రుక్ముద్దీన్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి యువజనోత్సవాలకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

యువతలోని కళానైపుణ్యాలతో పాటు సాహిత్యప్రతిభ పాటవాలను సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకునేందుకు యువతకు పోటీలు నిర్వహిస్తున్నందున దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. జిల్లాస్థాయి యువజన పోటీలను ఈ నెల 23న ఉదయం 9 గంటలకు ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలను జిల్లా యోజన క్రీడల అధికారి బి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొని పోటీల్లో విజేతలుగా నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి ప్రథమ విజేతలుగా నిలిచిన అభ్యర్థులను రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని, అక్కడ ప్రథమ స్థాయిలో నిలిచిన వారిని జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. ఈరాష్ట్ర స్థాయి పోటీలకు రెండు అంశాలు ఎంపిక చేయడం జరిగిందని ఒకటి సాంస్కృత విభాగం కాగా, రెండు జీవన నైపుణ్య విభాగంగా పేర్కొన్నారు. సాంస్కృతిక విభాగంలో జానపద నత్యం 15 నిమిషాల పాటు జరిగే కార్యక్రమంలో పదిమంది పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. అలాగే జానపద నృత్యం వ్యక్తిగతంలో ఏడు నిమిషాల పాటు జరిగే కార్యక్రమంలో గరిష్ఠంగా ఐదు మంది పాల్గొన వచ్చునన్నారు. జానపద గేయంలో ఏడు నిమిషాల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో పదిమంది పాల్గొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. రెండవ అంశంగా జీవన నైపుణ్య భాగంలో కథా రచన పోస్టర్ తయారీ డిక్లమేషన్ ఫోటోగ్రఫీ వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 1000 పదాల కంటే ఎక్కువ ఉండకూడదని ఛాయాచిత్రాలను క్లిక్ చేసి యువ పోర్టల్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సమయం 60 నిమిషములు ఉంటుందన్నారు. పోస్టర్ తయారీలో పాల్గొనేవారు 11.7X16.5 సైజులో తయారు చేయబడి ఉండాలని తమ పోస్టర్ యొక్క ఛాయాచిత్రాలను క్లిక్ చేసి పోర్టల్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని అందుకు 90 నిమిషములు కేటాయించడం జరిగిందన్నారు. డిక్లమేషన్ కార్యక్రమానికి హిందీ భాషలో గానీ, ఇంగ్లీష్ భాషలో గానీ మూడు నిమిషాలు కేటాయించడం జరిగిందన్నారు. ఫోటోగ్రఫీలో ప్రతీ యువకుడు ఎలక్ట్రానిక్ మూడులో రెండు ఎంట్రీలను సమర్పించవచ్చునన్నారు. మొబైల్ నుండి తీసిన ఛాయాచిత్రాలను పరిగణిస్తామన్నారు. పరిణామం ఒక ఎంబీ కంటే తక్కువ రెండు ఎంబీల కంటే ఎక్కువ ఉండరాదన్నారు. జీవన నైపుణ్య భాగంలోని ప్రతీ ఈవెంట్‌కి పైన ఉన్న ఇద్దరు అభ్యర్థులను ఎంచుకోవడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9290610949, 9640051306లను సంప్రదించవచ్చునన్నారు. దరఖాస్తు చేసుకునేవారు రెండు పాస్ ఫోటోలు, వయసు ధ్రువీకరణ పత్రం, ఎస్ఎస్‌సి మెమో, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను వెంట తెచ్చుకోవాలన్నారు.

## ఎంపీల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

- యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరికృష్ణ గౌడ్

నవతెలంగాణ-పెద్దవంగర




పార్లమెంటు సభ్యుల హక్కులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్ విమర్శించారు. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ పిలుపు మేరకు బుధవారం యూత్ కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ ముట్టడించారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం విపక్షాల గొంతుకను నొక్కుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నియంతత్వ పాలనలో సాగిస్తుదని ఆరోపించారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో నిరుద్యోగం, జీఎస్టీ బాదుడు, ఈడీ దాడులకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ శశాంకకు వినతి

- రెవిన్యూ కార్యాలయ సిబ్బంది

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు తహసిల్దార్ కార్యాలయంలోని విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్‌లు శేఖర్, దివ్య, రికార్డ్ అసిస్టెంట్‌లు ఉమేష్, కవిత తమ సమస్యలు పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వీఆర్ఎలుగా విధులు నిర్వహించామన్నారు. కానీ కొన్ని నెలల క్రితం మమ్ములను వివిధ కార్యాలయంలో కొంతమందిని జూనియర్ అసిస్టెంట్‌గా, రికార్డ్ అసిస్టెంట్‌గా మరికొంత మందిని ఆఫీస్ సబార్డినేట్, చైన్ మెన్‌గా కొన్ని కార్యాలయాల్లో కొన్ని హోదాలలో బదిలీ చేశారని అన్నారు. బదిలీ చేసినప్పటి నుండి మాకు వేతనాలు ఇవ్వలేదని దాంతోపాటు ఐడి కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. మాకు వేతనం రాక ఆర్థికంగా ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. మా భార్య పిల్లలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు.

ఇప్పటికైనా మాకు రావాల్సిన వేతనాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను, ఐడి కార్డులను ఇప్పించేందుకు కృషి చేయాలని, 0 సంవత్సరాల పైబడిన వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.

# అనాథలకు బాలవికాస చేయూత

- నిత్యావసర వస్తువులు, దుస్తులు పింపిణీ

నవతెలంగాణ-మరిపెడ

అనాథ వృద్ధులకు చేయూత నిస్తూ నిత్యవసర వస్తువులు, బట్టలు పంపిణీ చేశారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలో స్థానిక బాలవికాస అధర్వంలో ఘనంగా ఆదరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బాల వికాస ప్రోగ్రామ్ మేనేజర్ లుర్ఫ్ మా రెడ్డి, బాలవికాస ప్రోగ్రాం మేనేజర్ లతాప్రతాప్ రెడ్డి, అమూల్య, ఎంపీపీ అరుణ రాంబాబు నాయక్, జెడ్పీటీసీ శారద రవీందర్ నాయక్, వస్తువుల దాత సూర్య పెర్టిలైజర్ అధినేత ఉప్పల కృష్ణ మూర్తి, మహాలక్ష్మిల దాతల సహకారంతో వృద్ధులకు వివిధ రకాలుగా వస్తువులు అందజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. మండల కో-ఆర్డినేటర్ ఉపేంద్ర మాట్లాడుతూ కడుపున పుట్టిన పిల్లలు ఎవరు లేని వృద్ధులకు తీసుకొని వాళ్ళకి 3 నెలలకి సరిపడ 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు, ఒక ట్రంక్ పెట్టే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కో-ఆర్డినేటర్, వై.రమ్య ఎం.భాగ్యలు, సహ-కోఆర్డిటర్ జే.ఉపేంద్ర, డీ.ఉపేంద్ర, గ్రూప్ లీడర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక




**నవతెలంగాణ -మహాముత్తారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం లోని దొబ్బలపాడు, మండల తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సి పాల్ రాజు ఆలోతు తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి వరం గల్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో అండర్-17 విభాగంలో ప్రతిభ కనపర్చినందుకు పి సన్నీ 10వ తరగతి విద్యార్థి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కాగా ప్రిన్సిపాల్ రాజు ఆలోతు, పిజికల్ డైరెక్టర్ ఎం భాను ప్రకాష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## రన్నింగ్‌లో రాష్ట్రస్థాయికి సీహెచ్ రాము ఎంపిక




**నవతెలంగాణ -మహాముత్తారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం సింగారం గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి సీహెచ్ రాము రాష్ట్రస్థాయి రన్నింగ్‌కు ఎంపికైనట్లు కోచ్ రఘువీర్ బుధవారం తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రన్నింగ్ పోటీల్లో అండర్-20 విభాగంలో అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా పీఈటీ హర్షం వ్యక్తంచేశారు.

# మేడారం రహదారిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నవతెలంగాణ-గోవిందరావుపేట**



మండలంలోని రాఘవపట్నం నుండి మేడారం వెళ్ళే మార్గంలోని వంతెనకు కనెక్టివిటీ పూర్తిగా ధ్వంసం అవడంతో తాత్కాలిక రోడ్డు పనులను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం గోవిందరావుపేట మండలం రాఘవపట్నం, సమీపంలోని వంతెనను కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా వంతెనకు కనెక్టివిటీ రహదారులు పూర్తిగా ధ్వంసం అవడంతో వాటి మరమ్మతుల వ్యయాన్ని అంచనా వేయాలని, మేడారం మహా జాతర వెళ్ళే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తాత్కాలిక రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మేడారం జాతర సమయంలో ఈ రహదారిలో ప్రైవేట్ వాహనాలు అధిక సంఖ్యలో రావడం జరుతుందని, ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని అన్నారు. తాత్కాలిక నిర్మాణం పనులు యుద్ధం ప్రతిపాదికన సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించారు. పొనుగొండ నుండి గోవిందరాజు దేవుడిని మేడారం తీసుకువెళ్లే దారిలో లక్ష్మీపురం ప్రాంతంలో భక్తులు సౌకర్యార్థం బస చేయుటకు షెడ్ నిర్మాణం చేయాలని ఫిబ్రవరి మొదటి వారంలో షెడ్డును పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ పి ఆర్ అజయ్ కుమార్, తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్, ఏ ఈ అజిత్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎంపీటీసీలు

**నవతెలంగాణ-రేగొండ**

బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు ఎంపీటీసీలు బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని రామన్నగూడెం, సుల్తాన్పూర్, దామరంచ పల్లె ఎంపిటిసిలు శనిగరపు వెంకన్న, గండు కుమారస్వామి, బొట్ల కవిత సామ్రాట్ లు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ లో చేరిన ఎంపీటీసీలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పున్నం రవి, పుల్లూరి బాబు రావు, పట్టెం శంకర్, చిగురు మామిడి కుమారస్వామి, దుగ్యాల రాజేశ్వరరావు, మొట్టె కిరణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

**నవతెలంగాణ-ములుగు**

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీతో పాటు ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) శ్రీజాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఇందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీపీఓ వెంకయ్య, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ గెలుపు కార్మిక సంక్షేమానికి మలుపు : వెంకటేష్

**నవతెలంగాణ-కోల్‌బెల్ట్**



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన (సీఐటీయూ) గెలుపు కార్మికుల సంక్షేమానికి మలుపు అని, ఈనెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ అన్నారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే -1 గనిలో భూపాల పల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌కు వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సీఐటీయూ గెలిచిన వెంటనే సింగరేణికి ట్రాన్స్‌కో, జెన్కోల నుండి రావాల్సిన ప్రభుత్వ బకాయిలు 29 వేల కోట్ల రూపాయలను వసూలు చేస్తామని, కార్మికుల సొంతింటి పథకం కింద 250 గజాల స్థలం, 30 లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని, ప్రస్తుతం కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే సొంతం చేసేలా కషి చేస్తామని, పెర్క్స్ మీద రియంబర్స్మెంట్ ఇచ్చేలా కషి చేస్తామని, కొత్త భూగర్భగనుల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. సింగరేణి హాస్పిటల్స్‌లో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం, అధునాతన వైద్య సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మూతపడిన సింగరేణి స్కూల్స్‌ను తెరిపించి, సీబీఎస్ఈ సిలబస్ ఏర్పాటు చేపిస్తామని, మారుపేర్ల క్రమబద్ధీకరణ, డిపెండెంట్ ఉద్యోగుల వయసు 35 నుండి 40కి పెంచుతామని అనానరు. సింగరేణిలో సీఐటీయూ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు చట్టపరమైన హక్కుల కల్పనకు కృషి చేస్తామని, సింగరేణి కార్మికుల కాలనీలలో మిషన్ భగీరథ నీరు అందిస్తామని, కోల్ ఇండి యా మాదిరిగా క్యాడర్ స్కీములు, ప్రమోషన్ ఇంక్రిమెంట్లు ఇప్పిస్తామని అన్నారు. సింగరేణిలో అవినీతిపై న్యాయవిచరణ జరిపించి, అవినీతి సొమ్మును రికవరీ చేపిస్తామనానరు. సింగిరెడ్డిలో ఖాళీ పోస్టుల భర్తీ, మెరుగైన సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేస్తామని, జేబీసీసీఐ ఒప్పందాలు సింగరేణిలో కూడా అమలు చేస్తామని తెలిపారు. వీటన్నింటినీ దష్టిలో ఉంచుకొని సీఐటీయూని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, మహేందర్, శంకర్ ,ప్రసాద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'

**నవతెలంగాణ-మహదేవపూర్**



కేంద్ర ప్రభుత్వం ఆస్పిరేషన్ బ్లాక్‌గా గుర్తించిన పలిమెల మండలంలో అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి నీలంపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్ లోని నీలంపల్లి, ముకునూర్ గ్రామాలలో వివిధ శాఖల సమన్వయంతో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖల వారు అందించే సేవలను వివరించి వారికి అందాల్సిన ఫలాలను వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూధన్ ఆదేశాల మేరకు డాక్టర్ ప్రమోద్ అధ్యక్షతన ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రఘురామన్ ఆధ్వర్యంలో మెడి కల్ క్యాంప్ నిర్వహించారు. ప్రతి వారికి స్క్రీనింగ్, ర్యాపిడ్ పరీక్షలు చేసి తగిన మందులు పంపిణీ చేసి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రి సేవ లు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ రఘురామన్ ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మాశూక్ అలీ, హెచ్ఎస్ సత్యనారాయణ, హెచ్ఏ మరియా, ఎస్ఎన్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత

**నవతెలంగాణ-మొగుళ్ళపల్లి**



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై వ్యవసాయ రైతుకు సంబంధించిన ఎద్దు మృతి చెందిన ఘటన మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రైతు గజ్జి శ్రీను తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ భూమిలో పచ్చి గడ్డి మేసుకుంటూ వ్యవసాయ బావి మోటర్ కు విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన సర్వీస్ వైర్‌ను పచ్చి గడ్డితో సహా నమల డంతో ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా జరిగి ఎద్దు అక్కడికక్కడే చనిపోయింది. సుమారు 70000వేల రూపాయల విలువ చేసే ఎద్దు మృత్యువాత పడడంతో రైతు భోరున విలపించాడు. ఎద్దు మరణంతో వ్యవసాయం కుంటుపడిందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు కోరాడు.

## ములుగులో జిల్లాస్థాయి సైక్లింగ్ సెలక్షన్స్

**నవతెలంగాణ - ములుగు**



జిల్లాస్థాయి సైక్లింగ్ సెలక్షన్స్ ములుగు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ బాబు అధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ములుగు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, అసోసియేషన్ సలహాదారుడు సంగ చేరాలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడల వల్ల నూతన ఉత్సాహంతోపాటు శారీరక, మానసిక దారుఢ్యం పెంపుతుందన్నారు. క్రీడలు ముగిసిన అనంతరం ఆధ్యా గ్రూప్స్ ఎండీ గుగులోతు స్వరూప పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు మెమొంటోలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సిద్ధిపేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సెలక్షన్స్ లో మొదటి బహుమతులు గెలుచి ములుగు జిల్లా పేరు నిలబెట్టాలని అన్నారు. ఏ రకమైన సహాయం కావాలన్నా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రీడలలో అండర్-14 బాలుర పోటీల్లో మొదటి స్థానం డి శ్రీనివాస్, రెండవ స్థానం బి మోతిరాం, తృతీయ స్థానం తులసి రామ్ గెలుచు కున్నారు. అండర్-16 బాలుర పోటీల్లో మొదటి స్థానం జి గణేష్, రెండవ స్థానం బి శివకృష్ణ, మూడవ స్థానం సాయి వరుణ్, అండర్-18 బాలుర పోటీల్లో మొదటి స్థానం ఎస్ అవినాష్, రెండో స్థానం టి యాకూబ్, తతీయ స్థానం పి శివాజీలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సంగ రంజిత్, సంయుక్త కార్యదర్శి రేవంత్, క్రీడల నిర్వహకులు, మోహన్‌లాల్, రమేష్, ఆనంద్, నరేష్, రాజేష్, సాంబరాజు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి దివ్యాంగులు అమూల్య సంపద

**జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజ**

**నవతెలంగాణ - ములుగు**




దివ్యాంగులు సమాజానికి అమూల్య సంపద, ఎలాంటి వివక్ష లేకుండా వారు ఎదిగేలా చేయూతనివ్వాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం లోని బండారుపల్లి రోడ్డులో ఉన్న గిరిజన భవన్‌లో ములుగు మహి ళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షే మశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల ది నోత్సవం - 2023 నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి ఈపి ప్రేమలత అధ్యక్షతన బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా దివ్యాంగుల్లో యువత ముందుకు రావాలని, హక్కుల పరిరక్షణ కొరకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. దివ్యాంగులైన బాలికలు నృత్యాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయమని అన్నారు. దివ్యాంగుల్లో సైతం లింగ వైరుధ్యం లేకుండా సమానత్వంతో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో దివ్యాంగుల తరపున వారి సంఘం నాయకులు తెలిపిన సమస్యలపై వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం దివ్యాంగుల సంఘం ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, దివ్యాంగుల సంఘం జిల్లా ప్రతినిధులు పి శ్రీనివాస్, బి శ్రీనివాస్, భద్రయ్య, సంతోష్ గౌడ్, ఎం చంద్రమౌళి, పి మాణిక్యం పాల్గొన్నారు.

## మిరప తోటల్లో సంరక్షణ చర్యలు చేపట్టాలి

- మహాదేవపూర్ హెచ్ఓ రమేష్

**నవతెలంగాణ-మల్హర్‌రావు**



మిర్చి తోటల్లో సంరక్షణ చర్యలు చేపట్టాలని మహాదేవపూర్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి రమేష్ రైతులకు సూచించారు. మండలంలోని ఆన్‌సాన్ పల్లి, నాచారం గ్రామాల్లోని పలు మిరప తోటలను పరిశీలించారు. మిరప తోటల్లో బూడిద తెగులు నివారణ ఎప్పటికప్పుడు సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తామర పురుగు ఉధతి సూక్ష్మదాతు లోపాలపైన క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. వాటి నివారణకు వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు.

## 'నర్సరీ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి'

**నవతెలంగాణ -మహాముత్తారం**



మండల పరిధిలోని మాదారం, ముత్తారం, యామన్ పల్లి, నిమ్మగూడెం, పెగడపల్లి రేగుల గూడెం, బోర్ల గూడెం, స్థంభం పల్లి పికె గ్రామ గ్రామాలలో పర్యటించి నర్సరీలు పరిశీలించి తగు సూచనలు సలహాలు పాటించాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. ఎర్ర మట్టి, ఎరువు మిశ్రమం చేసి జల్లెడ పట్టి బ్యాగులలో నింపాలని, ప్రతి వెయ్యి మొక్కలకు ఒక బెడ్ చేయాలని తప్పకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాలలో అవసరమైన విత్తనాలు తెపపించాలని, వన సేవకుల వివరాలు, నాటిన విత్తనాల రకాలు రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. నర్సరీ సందర్శనకు విచ్చేసిన అధికారులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతీ నర్సరీలో 100శాతం మొక్కలు బతికేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు ప్రసాద్, శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు కష్ణవేణి, ఇంతియాజ్ , శ్రీనివాస్, అశోక్, శిరీష, కిషోర్, మొగిలి, ఫీల్డ్ అస్టెంట్లు ఉన్నారు.

# విద్యార్థినులు క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాలి

- ఐటీడీఏ పీవో అంకిత్

**నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ**



క్రీడల్లో పాల్గొనే విద్యార్థినులు క్రీడలను స్ఫూర్తిగా తీసుకొని నైపుణ్యం ప్రదర్శించాలని ఐటీడీఏపీఓ అంకిత్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం కొమురం భీం స్టేడియంలో అండర్ 14, 17 విభాగాల్లో క్రీడలు ప్రారంభమయ్యాయి. ఐటీడీఏ పరిధి కరీంనగర్, భూపాలపల్లి ములుగు మహబూబాబాద్, హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల నుండి సుమారు 1900 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఐటీడీఏ పీవో ముందుగా క్రీడాజ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థినులు నృత్యాలతో క్రీడలకు స్వాగతం పలికారు. అనంతరం పిఓ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి భద్రాచలంలోని కిన్నెరసానిలో జరిగే ట్రైబల్ మీటుకు పంపిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపి గెలుపొందేలా ప్రయత్నించాలన్నారు. వాలీబాల్, టెన్నికాయిట్, కోకో, చెస్, క్యారం ఆర్చరీ తదితర అనేక క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా బుధవారం నుండి శుక్రవారం వరకు క్రీడలు కొనసాగనున్నాయి. మూడు రోజుల పాటు విద్యార్థులకు భోజనం వసతి సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను పీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం మహబూబాబాద్ డిప్యూటీ డైరెక్టర్లు పోచం, ఎర్రయ్యలు, ఏటిడిఓ దేశిరామ్, ఏసీఎంఓ రవీందర్, శ్రీరాములు డిప్యూటీ డిఈఓ సారయ్య ఏసీఎంవో వాగ్య స్పోర్ట్స్ అధికారులు కిస్టూ ఆది నారాయణ, మోహన్, స్కౌట్ అధికారి గోపాలరావు పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

**నవతెలంగాణ-మహదేవపూర్**



బొమ్మాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో బుధవారం మహదేవ్‌పూర్ ఎస్సై భవానీ సేన్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఆయన వెంట సివిల్, సీఆర్పీ పోలీసులు ఉన్నారు.

## తాయో సీడ్స్ ఆధ్వర్యంలో రెడ్ హాట్ క్షేత్ర ప్రదర్శన

- కంపెనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాలరావు

**నవతెలంగాణ-గణపురం**

తాయో సీడ్స్ హెచ్-4 మిరప రెడ్ హాట్ రైతు క్షేత్ర ప్రదర్శన బుధవారం పరుశురాం పల్లి గ్రామంలో లోని దూడ సదయ్య రైతు మిరుప పంట చేనులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల మిరప రైతులు హాజరయ్యారు. మిరప తోటను సందర్శించిన రైతులు తోటలో వచ్చిన అధిక దిగుబడిని చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రైతులతో కంపెనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాలరావు, టీఎస్ ఎం చెన్న శ్రీధర్ మాట్లాడారు. తాయో సీడ్స్ రెడ్ హాట్ అనురకం వైరస్ లు తెగులను నల్లిని తట్టుకొని అధిక దిగుబడి ఇస్తుందన్నారు . కాయ పొడవును మంచి రంగును కాయలో అధిక గింజలలో ఎక్కువ తూకాలు వచ్చు రకం అన్నారు. ప్రస్తుతం పంట చేనులో 30 క్వింటాళ్ల దిగుబడిని కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్స్ ఆవుల కష్ణ, కంపెనీ ప్రతినిధి రాజు, రమేష్, సబ్ డీలర్ శ్రీను రైతులు తది తరులు పాల్గొన్నారు.



## కుష్టు బాధితులకు వైద్య సేవలందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

**నవతెలంగాణ - ములుగు**



కుష్టు బాధితుల వివరాలు రిజిస్టర్‌లలో పొందుపర్చి వారికి నిరంతరం వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య సూచించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం నుండి ములుగు జిల్లాకు కుష్టుకు సంబంధించిన వివరాలను పొందుపరిచే రిజిస్టర్‌లను, అవగాహన కల్పించే ఐఈసీ మెటీరియల్, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నిటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ క్లిష్టతరమైన కేసులను పై స్థాయి ఆస్పత్రులకు పంపించాలని, ప్రజలకు కుష్టు వ్యాధి నివారణ పట్ల అవగాహన కల్పించడం వల్ల కుష్టును నివారించవచ్చని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవోలు సాంబయ్య, సంజీవరావు, జయరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చేసి ములుగు జిల్లా పోలీస్ ఘనత...100 మొబైల్స్ రికవరీ

- ఐటీ కోర్ టీంకు

**జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అభినందన**

**నవతెలంగాణ - ములుగు**





మొబైల్ మిస్సింగ్ కేసులు చేదించే దిశగా సీఈఐఆర్ పోర్టల్‌ను ఈ యేడాది మే 17 న ప్రారంభించగా ములుగు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 417 మొబైల్ మిస్సింగ్ అభ్యర్థనలు రాగా ప్రాథమికంగా 'సిం' బ్లాక్ చేసి, వాటిలో ఆక్టివ్‌గా ఉన్న మొబైల్స్ ను లైవ్ లొకేషన్ ద్వారా గుర్తించి రికవరి చేసినట్లు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. ఇప్పటి వరకు 100 మొబైల్స్‌ను బాధితులకు తిరిగి అందజేసినట్లు చెప్పారు. కాగా పోగొట్టుకున్న 100వ మొబైల్‌ను తిరిగి పొందిన వ్యక్తిగా ములుగు మండలం భూపాల్ నగర్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్‌కు జిల్లా ఎస్పీ బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ మిస్ అయిన వ్యక్తులు ఆందోళన చెందవద్దని, వీలైనంత త్వరగా మొబైల్ మిస్సింగ్ పోర్టల్‌లో పోగొట్టుకున్న మొబైల్ వివరాలు పొందుపర్చి మొబైల్ ను బ్లాక్ చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ మిస్సింగ్ కేసుల పర్యవేక్షణకై కోఆర్డినేటర్లను నియమించామని, వారిని సంప్రదించాలని కోరారు. అనతి కాలంలోనే 100 మొబైల్స్ ను రికవరీ చేసిన ములుగు జిల్లా ఐటీ కోర్ టీం కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్, పిసీ నెంబర్ 534, దివ్య రాణి, పిసి నెంబర్ 189, మానస పిసీ నెంబర్ 185 ను నోడల్ అధికారిగా ఉన్న స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌ను అభినందించారు. మొబైల్ మిస్సింగ్ అభ్యర్థనలు అందిన ప్రతి ఒక్కరికి వారి మొబైల్ తిరిగి ఇచ్చేవిధంగా మరింతగా కృషి చేయాలని సూచించారు. మొబైల్ రికవరీలో అత్యధిక చొరవ చూపి మొబైల్స్ రికవరీ చేసిన కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఈఐఆర్ పోర్టల్ నోడల్ అధికారి ఎస్బి ఇన్‌స్పెక్టర్ కిరణ్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్, పోర్టల్ కో ఆర్డినేటర్స్ రాజేంద్రప్రసాద్, మానస, దివ్య పాల్గొన్నారు.

### ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

**నవతెలంగాణ-చిట్యాల**



గత ప్రభుత్వం లాగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ఉన్నత వర్గాలకు సమానంగా ఉచిత మహిళ బస్సు ప్రయాణం కల్పించడం సరైనది కాదని ధర్మ సమాజం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ సుమన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు శీలపాక నాగరాజు మాట్లాడుతూ డిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు, ఈ ఉచిత ప్రయాణం నిరుపేదలకు లబ్ధి చేకూరాలని ఉన్నత వర్గాలకు చెందిన మహిళలకు కూడా ఉచితంగా ప్రయాణించడం వల్ల ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. అందుకని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ బస్సులలో ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులపై ఉచిత ప్రయాణ ప్రభావం పడి ఆటోలలో ప్రయాణం చేసేవారు తగ్గడంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆ కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయన్నారు ప్రభుత్వం ఆటో నడిపే కార్మికులందరికీ నెలకు రూ.3వేల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్ల అశోక్, నేరెళ్ల రమేష్, పర్లపల్లి కుమార్, పుల్ల వెంకటేష్ పుల్ల సతీష్‌లు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్లను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్ భవేశ్‌మిశ్రా

- **త్వరితగతిన పట్టాల పంపిణీ చేపట్టాలి**

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్/కాటారం**

కాటారంలోగల 501,418 గల భూమిని సర్వే పూర్తి చేసి అర్హులైన రైతులకు జిల్లాలోని నిర్మాణంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కాటారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతా ముందుగా పిహెచ్‌సి లోని డెలివరీ రెస్ట్ రూమ్ మెడి కల్ ఆఫీసర్ క్వాటర్స్ ను సందర్శించి ఈరెండు భవనాలను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్నా హెల్త్ సబ్ సెంటర్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు



ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత మరియు మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని. ప్రజల ఆరోగ్య దృష్ట్యా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుకున్నారు అనంతరం 10 తరగతి విద్యార్థులకు చదు వు యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులకు 30 నిమిషాల పాటు గణితం, సైన్స్, ఇంగ్లీష్ పాఠాలు బోధి ంచారు కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన ము గ్గురు విద్యార్థులకు పెన్నులు బహుకరించారు. తర్వాత తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెండింగ్‌లో ఉన్న 510,418 నెంబర్ లో గల భూమిని త్వరి తగతిన సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు పట్టాల పం పిణీ చేప ట్టాలని స్థానిక తాశీల్దార్ ను ఆదేశించారు ఈకార్య క్ర మంలో డీఎంఅండ్‌హెచ్ ఓ మధుసూదన్, డిఈఓ రాం కుమార్,సెక్టోరియల్ ఆఫీసర్ కిషన్ రావు, ఎంపీపీ సమ్మ య్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్ష సాయం అందేనా.. ?

- **మండల వ్యాప్తంగా 543 దరఖాస్తులు**
- **అర్హులుగా గుర్తించినవి 441, తిరస్కరించినవి102**
- **చెక్కులు అందజేసినవి 29**
- **పెండింగ్‌లో ఉన్నవి 171**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

బీసీ కులవృత్తుల వారికి చేయూతనిచ్చేందుకు అందించే రూ.లక్ష ఆర్థిక సాయం వస్తుందా.?..రాదా.? అనే అయోమయంలో వారంతా ఉన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 9న సంక్షేమ దినోత్సవం సందర్భంగా బీసీ కులవృత్తుల వారికి ఆర్థిక సాయం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా జూన్ 20 వరకు ఆన్ లైన్



దరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని 15 గ్రామపంచాయతీల పరిధిలో మండల వ్యాప్తంగా 543 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో ఇప్పటి వరకు 29 మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందించారు.మండల వ్యాప్తంగా 543 దరఖాస్తులు అందగా గ్రామాల వారిగా, వార్డుల వారిగా దరఖాస్తులను వేరు చేశారు. గ్రామాల వారిగా పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కుల వృత్తులకు సంబంధించిన పనుల కోసమే దరఖాస్తులు చేశారా.. లేదా ? అనే దానిపై పరిశీలించి అందులో 441 మందిని అర్హులుగా గుర్తించారు. దశల వారిగా అర్హులకు ఆర్థిక సాయం అందించారు.ఇప్పటికి 29 మందికి ఆర్థిక సాయం అందించారు. ఇంకా 171 మంది పెండింగ్‌లో ఉంది. 102 మందిని రిజెక్ట్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ఈ సాయం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందా.? మళ్ళీ కొత్తగా ఏమైనా రూపొందిస్తుందా అని దరఖాస్తు దారులు ఆందోళన చెందుతున్నారు. ఆర్థిక సాయం దరఖాస్తు చేసుకునేందుకు కులం, ఆదాయం సర్టిఫికెట్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దరఖాస్తు చేసిన తరువాత ఎంక్వైరి పూర్తయి అర్హులుగా ఎంపికైనా సాయం రాకపోవడంతో తీవ్ర నిరాశతో ఉన్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈఆర్థిక సాయాన్ని ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికే అందించాలని కోరుతున్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడ్ హక్ కమిటీ చీఫ్ ప్రమోటర్‌గా పులిగుజ్జు వెంకన్న ఎన్నిక

**నవతెలంగాణ-ములుగు**

జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అడ్ హక్ కమిటీ చీఫ్ ప్రమోటర్‌గా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చాల్వాయి అధ్యక్షులు పులిగుజ్జు వెంకన్న ఎన్నికయ్యారు. మత్స్యశాఖ అధ్వర్యంలో ములుగు జిల్లాలో నూతన జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రిజిస్టర్ చేసేందుకు జిల్లాలోని అన్ని ప్రాథమిక మత్స్య సహకార సంఘాల అధ్యక్షులతో బుధవారం ములుగు సంక్షేమ భవనం ఫారెస్టు ఆఫీస్ ఎదురుగా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గల అన్ని ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల, గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, ఫిషింగ్ లైసెన్స్ హోల్డర్స్ ప్రైమరీ మార్కెటింగ్ సొసైటీ, ప్రాథమిక మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. నూతన జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్‌తోపాటు 10మంది తాత్కాలిక కార్యవర్గ సభ్యుల ఎన్నిక, సంఘం రిజిష్టర్‌కు అనుమతి తదితర వాటిపై చర్చించారు. అలాగే అధ్యక్షులుగా కర్ల శ్రీను(ఫిషింగ్ లైసెన్సు దారుల మార్కెటింగ్ సొసైటీ, ఏటూరునాగారం), ఎలా శ్రీకాంత్(మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, బయ్యక్కపేట) దండబోయిన రఘుపతి(మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, జాకారం), గోల్కొండ రవి(మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, మాటూరి), నాగేంద్రబాబు)పిషింగ్ లైసెన్సు దారుల మార్కెటింగ్ సంఘం, మంగపేట), మేకల సాంబ శివరావు( ఫిషింగ్ లైసెన్సు దారుల మార్కెటింగ్ సంఘం, వెంకటాపురం), తీగల వీరన్న( మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, అడివి రంగాపూర్), అలువాల ఐలయ్య(మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, వెంకటాపురం), సాద శంకర్(మత్స్య పారిశ్రామిక సహకార



సంఘం, లక్ష్మీదేవిపేట), డోలి కళావతి(మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, ములుగు) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీపతి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సర్దార్‌సింగ్, చంద్రశేఖర్, సీనియర్ ఇన్స్‌పెక్టర్ రమేష్, ఎఫ్ఎఫ్ఓ, మత్స్య శాఖ సిబ్బంది, మౌనిక, నిహారిక, భూక్య కృష్ణలు పాల్గొన్నారు.

### గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ: సమన్వయ అధికారి యాదగిరి

**నవతెలంగాణ-ములుగు**

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం పలుకుతున్నట్లు టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ ములుగు జిల్లా సమన్వయ అధికారి యాదగిరి తెలిపారు. 20 24-25 విద్య సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కొరకు అర్హత కలిగిన



విద్యార్థుల నుండి దరఖా స్తులు స్వీకరించడం జరుగుతుందని ములుగు జిల్లా సమన్వయ అధికారి యాదగిరి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 18 నుండి జనవరి 6 వరకు విద్యార్థులు రూ. 100 రుసుం చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 2023 -24 లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందన్నారు. గురుకులాల పాఠశాలలో సీటు సాధించుటకు గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జాకారం ప్రిన్సిపాల్ యాదగిరి, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ ములుగు ప్రిన్సిపాల్ శారద, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఏటూరు నాగరం ప్రిన్సిపాల్ అంకయ్య లు తెలిపారు.

### సమాచారం తెలుసుకొని మాట్లాడాలి : మంత్రి శ్రీధర్‌బాబు

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**



సమాచారం తెలు సుకుని సభలో మాట్లా డాలని ఎమ్మెల్యే హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు శ్రీధర్‌బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. సమాచారం పూ ర్తిగా తెలుసుకున్న త ర్వాత సభలో మాట్లా డాలని, సత్యదూరమైన మాటలు చెప్పి సభను పక్కదారి పట్టిం చవద్దని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. లెక్కల్లో తప్పొ ప్పులు ఉంటే ఆర్థిక శాఖామంత్రి చెబుతారు. నివేదిక ఎవరో తయారు చేశారనే మాటలు సరికాదన్నారు. హరీశ్‌రావు తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

### సింగరేణి కార్మికుల సమస్యలపై మాల జేఏసీ నేత వినతి



**నవతెలంగాణ- కాటారం/మల్హర్‌రావు**

సింగరేణి డైరెక్టర్ ఎం.బలరాంనాయక్‌ను మర్యాద పూర్వకంగా ఉత్తర తెలంగాణ మాల జేఏసి నాయకులు పీక కిరణ్ కలిశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి కిరణ్ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. సింగరేణి కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని కిరణ్ విజ్ఞప్తి చేశారు. సింగరేణి డైరెక్టర్ బలరాం నాయక్‌కు తాము విన్నవించిన సమస్యలపై సానుకూలంగా స్పందించి, తగిన సమయంలో సింగరేణి కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు పీక కిరణ్ వెల్లడించారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ స్వామి మృతి

**నవతెలంగాణ-మంగపేట**

తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన ముగ్గురు స్వాములు మరణించడంతో పాటు ఇద్దరు స్వాములు గాయపడిన విషయం విధితమే. కాగా గాయపడిన వారిలో జరుపుల రాము (27) అనే స్వామి బుధవారం ఉదయం 6 గంటలకు మరణించాడు. ఈనెల 17న తమిళనాడు లో జరిగిన దుర్ఘటనలో స్వాములు సుబ్బయ్య నాయుడు, సాంబయ్య, వెంకట్రాజులు అక్కడిక్కడే మృతి చెందగా అజయ్, రాము లు గాయపడ్డారు. రెండు కాళ్లు, చేయి విరిగి తీవ్రంగా గాయపడ్డ రాముని మధురై రాజాజి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడినప్పటి నుండి స్పృహలో లేని రాము బుధవారం ఉదయం మరణించినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య సింధూజ, కూతురు డింపుల్‌లు వున్నారు

### రేషన్ డీలర్‌పై కేసు నమోదు

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**

మండల కేంద్రంలోని రేషన్ షాప్ నంబర్-2 డీలర్ ఆకుల శ్రీధర్ పై కేసు నమోదు చేసినట్లు తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య తెలిపారు. బుధవారం రేషన్ దుకాణం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ సరఫరాలో అవకతవకలు జరిగినట్లు గుర్తించి షాపులో ఈపీ ఓఎస్ మెషిన్ ప్రకారం 1.30 క్వింటాళ్ల బియ్యం అదనంగా ఉన్నాయి. దీంతో రేషన్ డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేశామని తెలిపారు. ఎవరైనా కొన్నా అమ్మినా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

# బీఎల్ఓలకు, సూపర్వైజర్లకు శిక్షణ

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**

మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మహాదేవపూర్, పలిమెల మండలాలలకు చెందిన బీఎల్ఓలకు, సూపర్వైజర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ లక్ష్మి రాజయ్య హాజరై మాట్లాడారు. 1 జనవరి 2024 నాటికి 18 సంవత్సరాలు పైబడిన వారు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. చనిపోయిన, గ్రామం నుంచి వెళ్లిపోయిన, వివాహం జరిగి వెళ్లిన వారు ఫారం-7 నింపాలని సూచించారు. ఓటరు నమోదులో ఏమైనా సవరణలు ఉంటే చేసుకోవాలని సూచించారు. ఇంటి నెంబరు వారీగా, కుటుంబం అంతా ఒకే పోలింగ్ కేంద్రం రావాలని అన్నారు. నాయబ్ తహసీల్దార్ క్రిష్ణ, శ్రీనివాస్, మల్హర్‌రావు మండల నాయబ్



తహసీల్దార్ పాల్గొన్నారు.



# రూ.లక్ష ఎల్ఓసి అందజేత

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మంథని మండలంలోని అడవిసోమనపల్లి గ్రామానికి చెందిన సుదారి రామక్క అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. వైద్య ఖర్చుల సహాయ నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులు రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబును ఆశ్రయించారు. ఇందుకు మంత్రి దుద్దిళ్ల రూ.లక్ష సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని మంజూరు చేయించారు. బుధవారం ఆసుపత్రి సహా యకులు బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. ఇందుకు మంత్రికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రహదారిపై ఉన్న మట్టి తొలగింపు

**మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సమ్మయ్య**

**నవతెలంగాణ-మహదేవ్‌పూర్**

మహాదేవపూర్ మండల కేంద్రంలోని రహదారిపై ఉన్న మట్టిని బుధవారం మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సమ్మయ్య ఆధ్వర్యంలో తొలగించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రహదారిపై మట్టిని తొలగించినట్లు ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఓ వీధిలో స్థానిక ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలిగే విధంగా ప్రభుత్వ రహదారిపై మట్టి ఉండడంతో తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గరిగే రమేష్, కుతుబుద్దీన్, అంజితోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# గిరిజన మహిళకు ఆర్థిక స్వాలంభన

- స్వయం ఉపాధి కోసం శిక్షణ

**నవతెలంగాణ- తాడ్వాయి**

ఆదివాసి గిరిజన మహిళ ఆర్థిక స్వలంబన కోసం జాతీయ వ్యవసాయ గ్రామీణాభివద్ధి బ్యాంక్ నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో ములుగు జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సమన్వయంతో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 90 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నర్సాపూర్లో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఐటీడీఏ పీవో అంకిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటిడిఎపిఓ అంకిత్, నాబార్డ్ ఏజీఎం రవి చైతన్య, ఆర్డీవో నాగ పద్మజ లు మాట్లాడుతూ ఏజెన్సీలో దొరికే ఇప్పప్పు, చిరుధాన్యాల తో వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని, ఆహార పదార్థాలను తయారు చేసి ఈ ఆహార పదార్థాలను మేడారం జాతరలో స్టాల్ ల్లో విక్రయించడం ద్వారా మహిళలు మహిళ సంఘాలు ఆర్థికంగా బలపడతారని అన్నారు. కుటీర పరిశ్రమగా ఏర్పాటు చేసి అభివద్ధి చెందాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల సభ్యులు క్రమ తప్పకుండ పొదుపుతో పాటు వివిధ రంగాలలో శిక్షణ పొంది ఉపాధి పొందాలని తద్వారా కుటుంబానికి మహిళలు



ఆర్థికంగా తోడ్పడు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంకిడి నరసింహస్వామి, డి ఆర్ డి ఓ బాలస్వామి, అంకంపల్లి సర్పంచ్ బట్టిన్ సావిత్రి, మహిళా సంఘాల నాయకులు మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణకు ఉద్యమం

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్
- జనవరి 12న చలో పార్లమెంటరీ వాల్ పోస్ట్ ఆవిష్కరణ

**నవతెలంగాణ - కాటారం**

దేశంలో విద్యారంగ పరిరక్షణ కోసం ఉద్యమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 12న చలో పార్లమెంట్ గోడపత్రికను జూనియర్ కాలేజ్ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పసివయసుల్లోనే విద్యార్థుల



పాఠ్యపుస్తకాలలో మతోన్మాద భావజాలాన్ని జోపిస్తూ విద్యారంగాన్ని కాశయ్యకరిస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి, జాతీయ ఉద్యమంతో సంబంధం లేని హెగ్డే వార్, వీడి సవర్కర్ల చరిత్రను పొందుపరుస్తున్న తెలిపారు. జ్యోతిష్యం వాస్తు వంటి ఆశాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదల్లోకి ఎక్కిస్తూ ముద్దు పరుస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ టి ఏ వంటి సంస్థలను రద్దు చేయాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షలను ఈ సంస్థల ద్వారా నిర్వహించడం ద్వారా విపరీత అధికార కేంద్రీకతమైన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కనీసం నిధులు కేటాయించడం లేదని తెలిపారు. నూతన ప్రభుత్వం విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. గత ప్రభుత్వ మాదిరిగానే నియంతత్వ పోకడలకు పోతే విద్యార్థులు సరైన రీతుల స్పందించి తీరుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ కమిటీ సభ్యులు సంధ్య, ఎండి సయ్యద్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు...

# గత ప్రభుత్వ తీర్మానం రద్దు చేయాలి

**జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ**



**నవతెలంగాణ-వెంకటాపురం**

11 ఉప కులాలను ఎస్టీ జాబితాలో కలపాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వ చేసిన తీర్మానం రద్దు చేయాలని కోరుతూ జీఎస్పీ (గొండ్వానా సంక్షేమ పరిషత్) ఆధ్వర్యం బుధవారం స్థానిక తహల్దార్ కార్యాలయం ఎదుట 24 గంటల రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు కోసం 11 ఉపకులాలను కోయ తెగలకు చెందిన ఎస్టీ జాబితాలో చేర్చడం చాలా దుర్మార్గమైన ఆలోచన అని విమర్శిం చారు. ఈ తీర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు రారాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లా డుతూ.. ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారనిఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది కాల పాలనలో నిరుద్యోగ యువతకు కనీసం ఒక్క ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి అన్నారు. ఏజెన్సీ డీఎస్సీని నిర్వహించకుండా నిరుద్యోగులను గూడాలకే పరిమితం చేశారని ఆయన అన్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కొరస నరసింహమూర్తి , వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు దీక్ష శిబిరంలో పాల్గొని సాంఘి భావం ప్రకటించారు. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు జాయింట్ కమిటీ సుధాకర్, ప్రధాన కార్యదర్శి వెంకటకష్ణ,ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్,ఉపాధ్యక్షులు చింత మోహన్, ఏఎస్పి జిల్లా అధ్యక్షులు పర్శికా సతీష్, ఏవీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు బొదెబోయిన సురేష్, గుతుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగ నాగేశ్వరరావు, ఏటిప ఉపాధ్యాయ జిల్లా కమిటీ అట్టం రామారావు, చేల ప్రసాద్,పూనెం విజయ్, కష్టార్జున్‌రావు, ఆదినారాయణ, మహేష్, కలేట్ నాగరాజు, యలం శంకరయ్య, అల్లం రాంబాబు, బొగ్గుల నాగేష్, ధర్మయ్య, నారాయణ, అజయ్, సాంబశివరావు, లక్ష్మయ్య, సుధాకర్ పూనెం వంశీ, వాసం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.